మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 93 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | బుధవారం 9 ఏప్రిల్ 2025 | వెల : 2-00

## పోలవరం - బనకచర్ల ప్రాజెక్టు కోసం
# 'జలహారతి' కార్పొరేషన్ ఏర్పాటు

- పోలవరం ప్రాజెక్టు నుంచి వరద జలాలను తరలించేలా పోలవరం - బనకచర్ల లింకు ప్రాజెక్టును రూపొందించనున్నారు.
- 80 లక్షల మందికి తాగునీటిని అందించేలా ఈ లింక్ ప్రాజెక్టును తీర్చిదిద్దుతున్నారు.
- కొత్తగా 3 లక్షల హెక్టార్ల ఆయకట్టు సాగులోకి వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.



స్వర్ణసాగరం అమరావతి

పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం 'జలహారతి' కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. కంపెనీల చట్టం కింద 100 శాతం ప్రత్యేక వాహక సంస్థ(ఎస్‌పీవీ)గా ఈ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్పొరేషన్‌కు సీఎం చంద్రబాబు ఛైర్మన్‌గా, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వైస్ ఛైర్మన్‌గా, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీఈవోగా - మిగతా3లో



## ఏఐ చేతుల్లో పిల్లల ఎదుగుదల

- ఒడిశాలో శ్రీకారం
- పిల్లల సమగ్ర ఎదుగుదలను పర్యవేక్షించేందుకు కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత సాధనాన్ని అభివృద్ధి చేసేందుకు ఒడిశా ప్రభుత్వం ప్రత్యేక పైలట్ ప్రోగ్రామ్
- వినూత్న విధానం ఆంత్రోపోమెట్రిక్ అంచనాల ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడం, పోషకాహార లోపాన్ని ముందుగానే గుర్తించడంలో సహాయపడుతుంది.

## చంద్రబాబు మెప్పు కోసం పని చేసే
# పోలీసులను వదలం

- ఏపీలో ఒకప్పటి పూర్వపు బీహార్ పరిస్థితులు
- స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి దౌర్జన్యం
- పాపిరెడ్డిపల్లిలో టీడీపీ నేతల చేతిలో హత్యకు గురైన కురుబ లింగమయ్య కుటుంబానికి పరామర్శ
- అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ సీఎం వైఎస్ జగన్



స్వర్ణసాగరం పాపిరెడ్డిపల్లి

రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ఇక్కడి పరిస్థితులు పూర్వపు బీహార్‌ను తలపిస్తున్నాయని వైయస్‌ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ సీఎం వైయస్ జగన్ మండిపడ్డారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి దౌర్జన్యానికి అంతు లేకుండా పోయిందని, ఎక్కడా ఏ మాత్రం బలం లేకున్నా గెల్చేందుకు ప్రయత్నించారని, ఆ దిశలోనే అన్ని చోట్లా యథేచ్ఛగా దాడుల పర్వం కొనసాగించిందని ధ్వజమెత్తారు. శ్రీసత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో టీడీపీ గూండాల చేతిలో ఇటీవల దారుణ హత్యకు గురైన కురుబ లింగమయ్య కుటుంబాన్నివైయస్ జగన్ పరామర్శించారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడారు. రాప్తాడులో జరిగిన ఘటనకు సంబంధించి ఈ ఇంటికి వచ్చి - మిగతా3లో



## భారత్‌లో డేంజరెస్‌గా డయాబెటిస్!

- ఐడీఎఫ్ నివేదికలో సంచలన విషయాలు..!
- రాబోయే సంవత్సరాల్లో భారత్‌లో ఆందోళనకరంగా డయాబెటిస్ రోగులు పెరిగే అవకాశం
- మారుతూ వస్తున్న జీవనశైలి కారణంగా దీర్ఘకాలిక వ్యాధుల
- ఇండియన్ డయాబెటిస్ ఫెడరేషన్ ఇటీవల నివేదికలో భయంకరమైన విషయాలు
- 2050 నాటికి ఈ సంఖ్య 853 మిలియన్లకు పెరుగుతుందని అంచనా.




## అమలులోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం

- నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్రం
- గతవారం పార్లమెంట్ ఉభయసభలు సవరణ చట్టాన్ని ఆమోదించి.. రాష్ట్రపతికి పంపిన విషయం తెలిసిందే
- రాష్ట్రపతి బిల్లుకు ఆమోదం ఆమోదించగా.. ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందన్న విషయం ప్రకటించలేదు
- రెండు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారని న్యాయ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్

## పీ4 అమలుకు
# 'రాష్ట్ర స్థాయి సొసైటీ'




- సొసైటీకి ఛైర్‌పర్సన్‌గా సీఎం, వైస్ ఛైర్‌పర్సన్‌గా డిప్యూటీ సీఎం
- ఆగస్టు నాటికి 5 లక్షల బంగారు కుటుంబాల దత్తతే లక్ష్యం
- సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

స్వర్ణసాగరం అమరావతి

పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన 'జీరోపావర్టీ-పీ4' కార్యక్రమాన్ని విస్తత పరిచేలా పటిష్ట వ్యవస్థను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించి 'స్టేట్ లెవెల్ సొసైటీ'ని ఏర్పాటు చేస్తోంది. దీనికి ముఖ్యమంత్రి ఛైర్‌పర్సన్‌గా, డిప్యూటీ సీఎం వైస్ ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. అలాగే సీఈవో, డైరెక్టర్... వారికి అనుసంధానంగా కాల్ సెంటర్, టెక్ టీమ్, ప్రోగ్రాం టీమ్, వింగ్ టీమ్ ఉంటాయి. జిల్లా చాప్టర్‌కు జిల్లా మంత్రి ఛైర్‌పర్సన్‌గా, నియోజకవర్గ చాప్టర్‌కు ఎమ్మెల్యే ఛైర్‌పర్సన్‌గా, గ్రామ, వార్డు స్థాయిలో సెక్రటేరియట్ చాప్టర్లకు ఛైర్‌పర్సన్‌గా పంచాయతీ కార్యదర్శి, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు ఉంటారు. రాష్ట్ర స్థాయి సొసైటీ ఏర్పాటు, పీ4 పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రతి జిల్లా కలెక్టర్, మంత్రులు, ఎమ్మెల్యేలు మార్గదర్శిలను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని చెప్పారు. దాతలు ఎవరెవరు ఎంత మొత్తం ఇచ్చారు... ఇంకెంత సాయం - మిగతా3లో



## అకీరా బర్త్‌డే రోజే..
# నా చిన్న కుమారుడికి ఇలా జరగడం బాధాకరం

- మీ ఆశీస్సులతో మార్క్ శంకర్ కోలుకుంటున్నాడు..
- సమ్మర్‌క్యాంప్‌లో అగ్నిప్రమాదం జరిగి నా కుమారుడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి.
- తన కుమారుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఎంతో మంది మంచి మనస్సుతో ఆశీస్సులు అందించడంతో మార్క్ క్రమంగా కోలుకుంటున్నాడు
- సింగపూర్‌లో అవసరమైన సహకారం అందించాల్సిందిగా అక్కడి హైకమిషనర్‌కు దిశానిర్దేశం చేశారు

స్వర్ణసాగరం హైదరాబాద్

సింగపూర్‌లోని పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో తన చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలైన ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. స్కూల్ పిల్లలు సమ్మర్ క్యాంప్‌నకు వెళ్లగా.. అక్కడ జరిగిన అగ్ని ప్రమాదంలో తన కుమారుడికి గాయాలైనట్లు తెలిపారు. "అరకు పర్యటనలో ఉండగా మార్క్‌శంకర్‌కు గాయాలైనట్లు ఉదయం 8.30గంటలకు ఫోన్ వచ్చింది. సమ్మర్‌క్యాంప్‌లో అగ్నిప్రమాదం జరిగి నా కుమారుడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. తన పక్కనే కూర్చున్న చిన్నారి మృతిచెందడం బాధించింది. సుమారు 30మంది చిన్నారులు సమ్మర్‌క్యాంప్‌లో - మిగతా3లో

# తమిళనాడే లక్ష్యంగా కమల దళం

చెన్నై : దక్షిణాదిలో పాగా వేసేందుకు స్కెచ్ వేస్తోంది బీజేపీ. అందులో భాగంగానే తమిళనాడులో గత కొన్నిరోజులుగా పొలిటికల్ డ్రామాకు తెరతీస్తోంది. తమిళనాడులో పాతమిత్రుడితో కలిసి అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతోంది బీజేపీ.తమిళనాడులో ఏడాదిలోపే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికారంలో ఉన్న డీఎంకే కాంగ్రెస్ సహా మిత్ర పక్షాలు కలిసి ఈసారి కూడా కూటమిగా బరిలోకి వెళ్ళాలని భావిస్తోంది. ఇక నటుడు విజయ్ సొంత పార్టీని ఏర్పాటు చేసి తాను ఒంటరిగా పోటీ చేస్తానని ఇప్పటికే ప్రకటించారు. ముందుగా ఏఐడీఎంకేతో కలిసి పోటీ చేసి అధికార భాగస్వామ్యంతో డిప్యూటీ సీఎంగా ఉండేలా ఒప్పందం కుదిరినట్లు వార్తలు వచ్చాయి.. ఏపీలో టీడీపీ–జనసేన ఫార్ములా లోనే విజయ్ కూడా రాజకీయాల్లో తన ప్రయత్నాలను మొదలు పెడతారని జోరుగా చర్చ జరిగింది. అధికార ఆఓఐను గద్దెదించేందుకు పక్కా ప్రణాళికతో వెళ్తోంది.తమిళనాడులో రాజకీయం రసవత్తరంగా మారింది.. అధికార డిఎంకె ను గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి.. అందుకు గట్టి ఓటు బ్యాంకు కలిగిన పార్టీలతో కలిసి వెళ్తేనే అది సాధ్యమని విశ్లేషకులు చెబుతుంటే.. విపక్షాల వ్యూహాలను డిఎంకె మాత్రం ఏ మాత్రం లెక్క చేయడంలేదు. బీజేపీ ఈసారి దక్షిణాన కొట్టి తీరాలన్న కసితో చేస్తున్న ప్రయత్నాలు అన్నీ ఇన్ని కావు. అలా బీజేపీ వేస్తున్న ఎత్తులకు డీఎంకే ఎత్తుకు పైఎత్తు వేస్తూ.. జనంలో సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ ప్రతిపక్షాలకు ఎక్కడా అందడం లేదు.తమిళనాడులో పాగా వేయాలన్న ప్రయత్నాల్లో ఉన్న భారతీయ జనతా పార్టీ వ్యూహంతో ముందుకు వెళుతోంది. అయితే ఎక్కడో తేడాగా ఉందన్న చర్చ జరుగుతోంది. పొత్తు కోసం ఏఐడీఎంకే నుంచి దూరమైన అందరినీ కలిపేలా బీజేపీ ప్లాన్ చేస్తోందని తెలుస్తోంది. పొత్తులను సెట్ చేయడం.. మాజీ ముఖ్యమంత్రులు ఓ పన్నీర్ సెల్వం, పళనిస్వామి, శశికళను కలిపి బీజేపీ చేస్తున్న కూటమి ప్రయత్నాలకు ఏఐడీఎంకే షరతులు పెడుతోంది. అలా పెట్టె షరతుల్లో కొన్ని విషయాల్లో తగ్గుతున్నా మరి కొన్ని అంశాల్లో బీజేపీ ఏమాత్రం తగ్గడం లేదు.తమిళనాడులో ప్రధాన ప్రతిపక్షమైన ఏడీఎంకే సహా మరి కొన్ని పార్టీలను కలిపి కూటమిగా ఏర్పాటు చేసి అధికారంలోకి రావాలని బీజేపీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఐదేళ్ల వరకు రాష్ట్రంలో డీఎంకేతో సమానంగా బలమైన పార్టీగా ఉన్న ఏఐడీఎంకేలో చీలికతో కాస్త బలహీన పడింది. గతంలో జయలలిత జైలుకెళ్లిన



సందర్భంలో నమ్మినబంటుగా ఉన్న ఓ పన్నీరు సెల్వం పార్టీ నుంచి బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే జయలలిత నచ్చలి శశికళ కూడా పార్టీకి దూరమైంది. మాజీ ముఖ్యమంత్రి ఎడపాడి పళనిస్వామి పార్టీని లీడ్ చేస్తున్నారు. మునుపటిల పార్టీకి బాగుండాలంటే ఈ ముగ్గురు కలవాల్సిన అవసరం ఉందని భావించిన బీజేపీ అందర్నీ కలిపే ప్రయత్నం మొదలుపెట్టింది.ఇటీవల పొత్తుల విషయంపై చర్చించేందుకు ఏఐడీఎంకే ప్రధాన కార్యదర్శి మాజీ ముఖ్యమంత్రి పలని స్వామి ఢిల్లీ వెళ్లి అమిత్ షా సహా పలువురు ముఖ్యనేతలను కలిశారు. అయితే ఆ సమయంలో బీజేపీకి ఏఐడీఎంకే తరఫున పళని స్వామి కొన్ని షరతలు పెట్టినట్టు తెలుస్తోంది. అందులో ముఖ్యమైనది తమిళనాడు బీజేపీ చీఫ్ గా ఉన్న అన్నమలైను ఆ బాధ్యతల నుంచి పక్కన పెట్టాలని విధించినట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే ఇటీవల అన్నమలై పార్టీ చీఫ్ పదవికి రాజీనామా చేశారు. అలాగే ఏఐడీఎంకే పార్టీలోకి పన్నీరు సెల్వం మళ్లీ తీసుకొచ్చే ప్రతిపాదనను కూడా ఆయన విభేదించినట్లు తెలుస్తోంది. తమిళనాడులో జరిగిన ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనలో పొత్తుల విషయమై మాట్లాడేందుకు మాజీ ముఖ్యమంత్రులు ఈపీఎస్–ఓపిఎస్ ఇద్దరికీ వేరువేరుగా మోదీ అపాయింట్‌మెంట్ ఫిక్స్ అయింది. ఓపిఎస్‌కూ కూడా అపాయింట్‌మెంట్ దక్కడం పట్ల ఈపిఎస్ కినుక వహించినట్టు తెలుస్తోంది. అందుకే ప్రధానిని కలిసి ఆలోచనను విరమించుకున్నట్టు వార్తలు వచ్చాయి. ఆ తర్వాత కొద్దిసేపటికి ప్రధాని షెడ్యూల్‌లో మార్పులు చేసినట్టు ప్రకటన వచ్చింది. ఎలాంటి రాజకీయ సమావేశాలు భేటీలు లేవని ఓపిఎస్ అపాయింట్‌మెంట్ కూడా రద్దు చేసినట్టు తెలుస్తోంది.ఇటీవల తమిళనాడు చీఫ్ పదవికి రాజీనామా చేసిన అన్నమలై కూడా ఒకంత అసంతృప్తితో ఉన్నారు. మీడియాతో మాట్లాడిన సందర్భంలో అధ్యక్ష పదవి అనేది నాకు ఉల్లిపాయతో సమానం అంటూ చేసిన వ్యాఖ్యలు పార్టీలో చర్చకు దారితీశాయి. ఓపిఎస్– టిటివి దినకర్, శశికళ పళని స్వామి అందరిని కలపాలని బీజేపీ ప్రయత్నాల కు ఈపీఎస్ సుముఖంగా లేరన్నది తాజా పరిణామాలను బట్టి తెలుస్తోంది. వీటన్నింటిపై బ్యాక్ గ్రౌండ్‌లో అన్ని వర్క్‌వుట్ చేసుకున్నాక పొత్తులపై ముందుకు వెళ్లాలని బీజేపీ భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే మోదీ పర్యటనలు షెడ్యూల్ మార్పులు చేసి పొలిటికల్ మీటింగ్స్ అన్ని రద్దు చేసినట్లు తెలుస్తోంది. వచ్చే రెండు మూడు రోజుల్లో రాష్ట్ర అధ్యక్షుడు నియామకం అయ్యాక అన్ని పరిస్థితులను చక్కదిద్దిన తర్వాత పొత్తుల విషయంలో క్లారిటీ ఇవ్వాలని భావిస్తోంది భారతీయ జనతా పార్టీ.

## అమలులోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం..




దేశంలో వక్ఫ్ సవరణ చట్టం నేటి నుంచి అమలులోకి వచ్చింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. గతవారం పార్లమెంట్ ఉభయసభలు సవరణ చట్టాన్ని ఆమోదించి.. రాష్ట్రపతికి పంపిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి బిల్లుకు ఆమోదం ఆమోదించగా.. ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందన్న విషయం ప్రకటించలేదు. అయితే, నేటి నుంచి (ఏప్రిల్ 8) నుంచి వక్ఫ్ చట్టం అమలులోకి వచ్చిందని నోటిఫికేషన్‌లో పేర్కొంది. కేంద్రం పంపిన వక్ఫ్ చట్టం సవరణ బిల్లును ఏప్రిల్ 8న రాష్ట్రపతి ద్రౌపది ముర్మ బిల్లును ఆమోదించారు. బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంట్ బిల్లును ఆమోదించిన విషయం తెలిసిందే. రెండు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారని న్యాయ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఏప్రిల్ 4న రాజ్యసభ బిల్లుకు అనుకూలంగా 128 ఓట్లు, వ్యతిరేకంగా 95 ఓట్లు రాగా, లోక్‌సభ సుదీర్ఘ చర్చ తర్వాత ఏప్రిల్ 3న బిల్లుకు ఆమోదం తెలిపింది. లోక్‌సబలో 288 మంది ఎంపీలు అనుకూలంగా, 232 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. అయితే, 1995 చట్టం ప్రకారం.. వక్ఫ్ అనేది ముస్లిం చట్టం కింద ఓ వ్యక్తి తన ఆస్తిని మతపరమైన, దాతృత్వ ఉద్దేశాల కోసం శాశ్వతంగా అంకితం చేయడం. ఒకటి ప్రకటన ద్వారా, దీర్ఘకాల వినియోగం ఆధారంగా (వక్ఫ్ బై యూజర్), వారసత్వం అంతరించినప్పుడు (వక్ఫ్–అలల్–ఔలాద్) ఏర్పడుతుంది. ఈ చట్టం కింద వక్ఫ్ బోర్డులకు ఆస్తులను నిర్వహించే, వాటిని వక్ఫ్‌గా ప్రకటించే అధికారం ఉంటుంది. సర్వే కమిషనర్ ఆస్తుల సర్వే చేస్తారు. వివాదాలను వక్ఫ్ ట్రిబ్యునల్స్ పరిష్కరిస్తాయి. వాటి నిర్ణయాలు అంతిమంగా పరిగణిస్తారు. చట్టం ప్రకారం, వక్ఫ్ బోర్డు సభ్యులు ముస్లింలు మాత్రమే కావాల్సి ఉంటుంది. ఆస్తులపై బోర్డుకు పూర్తి నియంత్రణ ఉంటుంది. ఈ విధానంలో పారదర్శకత లేకపోవడం, ఆస్తుల దుర్వినియోగం తదితర సమస్యలు ఉన్నాయి. కొన్ని రాష్ట్రాల్లో వక్ఫ్ బోర్డులు ప్రభుత్వ ఆస్తులను సైతం వక్ఫ్‌గా ప్రకటించడం వివాదాస్పదంగా మారింది. కొత్త తీసుకువచ్చిన చట్టం ప్రకారం.. ఎవరైనా వక్ఫ్ ఆస్తిగా ప్రకటించాలంటే ఆ వ్యక్తి కనీసం ఐదేళ్లు ఇస్లాం ఆచరించి ఉండాలి. ఆస్తి అతనికి మాత్రమే సొంతమై ఉండాలి. సవరణ చట్టంలో 'వక్ఫ్ బై యూజర్' నిబంధన తొలగించారు. వక్ఫ్–అలల్–ఔలాద్‌లో స్త్రీలతో సహా వారసుల హక్కులు కాపాడబడతాయి. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుంచి కలెక్టర్‌కు ఇచ్చారు. వక్ఫ్ ఆస్తుల వివరాలు ఆరు నెలల్లో కేంద్రీయ పోర్టల్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. వక్ఫ్ బోర్డుల్లో ఇద్దరు స్త్రీలతో పాటు ఇద్దరు ముస్లిం కాని సభ్యులను సైతం చేర్చాల్సి ఉంటుంది. ట్రిబ్యునల్ నిర్ణయా మాత్రమే అంతిమం కాదు. 90 రోజుల్లో హైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఇకపై వక్ఫ్ బోర్డులకు ఏకపక్షంగా ఆస్తులను వక్ఫ్‌గా ప్రకటించే అధికారం ఉండబోదు.

## టీఎంసీలో అంతర్గత విభేదాలు..
## ఆగని అమిత్ మాలవీయ వరుస పోస్టులు



ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ అంతర్గత పోరును బీజేపీ రచ్చకెక్కించింది. టీఎంసీ నేతల మధ్య గొడవలకు సంబంధించిన వీడియోలు, వాట్సప్ చాట్‌లను కమలం పార్టీ బయటపెట్టింది. సీనియర్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ, ఫైర్ బ్రాండ్‌గా పేరున్న మరో ఎంపీ మధ్య గొడవ జరిగిందని.. అదీ ఎన్నికల సంఘం కేంద్రకార్యాలయం వద్దేనంటూ బీజేపీ ఐటీ సెల్ ఇంఛార్జి అమిత్ మాలవీయ వాటిని షేర్ చేశారు. ఈ క్రమంలో ఇంకా వరుస వీడియోలు షేర్ చేస్తూనే ఉన్నారు. మాలవీయ చేసిన పోస్టుల ప్రకారం.. తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధుల బృందం ఒక ప్రజెంటేషన్‌ను సమర్పించడానికి ఎన్నికల సంఘం కార్యాలయానికి వెళ్లింది. ఆ టైంలో.. ఈసీ ఆఫీస్‌కు వెళ్లడానికి ముందు వినతిపత్రంపై సంతకాలు చేసేందుకు ఒకసారి సమావేశం కావాలని అధిష్టానం ఆదేశాలు ఇచ్చింది. కానీ సదరు ఎంపీ ఆ సమావేశానికి గైర్హాజరు అయ్యారు. నేరుగా ఈసీ వద్దకు వెళ్లడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇదే.. ఇద్దరు ఎంపీల మధ్య గొడవకు దారితీసి పోలీసుల జోక్యం దాకా వెళ్లింది. అమిత్ మాలవీయా షేర్ చేసిన వీడియోలో కల్యాణ్ బెనర్జీ మరో ఎంపీపై "ఇదంతా పబ్లిక్ ప్లేస్. కాస్త సంయమనం పాటించండి" అని ఊగిపోతూ కనిపించినట్లు ఉంది. టీఎంసీ నేత డెరెక్ ఓబ్రిన్ మధ్యలో వచ్చి"మీడియాలో ప్రసారమవుతుంది. వద్దు.." సర్దిచెప్పినా ఫలితం లేకపోయింది. కొసమెరుపు ఏంటంటే.. ఈ వ్యవహారం తర్వాత పార్లమెంట్ సభ్యులు బెనర్జీ, కీర్తి ఆజాద్ చాటింగ్ చేసుకుంటే.. ఏఐటీసీ ఎంపీ 2024 పేరిట ఉన్న గ్రూపులోని ఆ సంభాషణను కూడా మాలవీయ బయటపెట్టారు. ఆ సంభాషణ ధాటి తట్టుకోలేక సదరు మహిళా ఎంపీ గ్రూప్ నుంచి ఎగ్జిట్ అయినట్లు ఆ షేరింగ్‌లో ఉంది. ఇక ఈ వ్యవహారంపై టీఎంసీ నేత సౌగతారాయ్ తీవ్రంగా స్పందించారు. పార్టీ అంతర్గత గోప్యతను కాపాడుకోవాలంటూ టీఎంసీ నేతలకు హితవు పలికారు. ఈ క్రమంలో కల్యాణ్ బెనర్జీ తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఆ మహిళా ఎంపీ కన్నీళ్లు పెట్టుకోవడం చూశాను. కల్యాణ్ ప్రవర్తనపై పార్టీలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది అని రాయ్ అన్నారు. అయితే అమిత్ మాలవీయా ఇక్కడితోనే ఆగలేదు. సౌగతారాయ్‌ను తీవ్రంగా విమర్శించిన కల్యాణ్ బెనర్జీ వీడియోను సైతం షేర్ చేశారు.

మరోవైపు.. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ గోప్యంగా ఈ విషయాన్ని ఉంచాలని మొదటి నుంచి భావించారట. అయితే ఈలోపే బీజేపీ నేత అమిత్ మాలవీయ పోస్టులతో మొత్తం వ్యవహారం బయటకు వచ్చేసింది. ఈ విషయాన్ని బెంగాలీ న్యూస్ ఛానెల్స్ ప్రముఖంగా ప్రచురిస్తున్నాయి.

## గంగాజలం ఎఫెక్ట్.. బీజేపీ నేతపై సస్పెన్షన్ వేటు

రాజస్థాన్‌లో వివాదాస్పద నేత జ్ఞానదేవ్ అహూజాపై ఎట్టకేలకు అక్కడి బీజేపీ విభాగం చర్యలు తీసుకుంది. క్రమశిక్షణా చర్యల ఉల్లంఘనకుగానూ షోకాజ్ నోటీసు జారీ చేయడంతో పాటు పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఆలయంలో గంగా జలంతో శుద్ధి చేయడమే ఇందుకు కారణం!!. ఆల్వాల్‌లో శ్రీరామ నవమి సందర్భంగా ఓ ఆలయంలో జరిగిన ప్రాణ ప్రతిష్టకు కాంగ్రెస్ నేత తికారాం జల్లీ హాజరయ్యారు. అయితే దళిత నేత అడుగుపెట్టి ఆలయం అపవిత్రం చేశారంటూ మాజీ ఎమ్మెల్యే జ్ఞానదేవ్ అహూజా గంగా జలంతో ఆ ఆలయాన్ని శుద్ధి చేశారు. ఈ పరిణామం దళిత సంఘాలకు ఆగ్రహావేశాలు తెప్పించింది. ఈ చర్య పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేదిగా ఉందని పేర్కొంటూ బీజేపీ ఎంపీ దామోదర్ అగర్వాల్ , అహూజాకు నోటీసులు పంపించారు. మూడు రోజుల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మదన్ రాథోడ్‌కు వివరణ ఇవ్వాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. జ్ఞానదేవ్ అహూజా.. 2013–18 మధ్య రామ్‌ఘడ్ ఎమ్మెల్యేగా పని చేశారు. వివాదాల్లో నిలవడం ఈయనకు కొత్తేం కాదు. 2016లో.. జేఎన్‌యూలో జాతీ వ్యతిరేక నినాదాల వ్యవహారంపై స్పందిస్తూ జ్ఞానదేవ్ తీవ్రవ్యాఖ్యలే చేశారు.

# అభివృద్ధే లక్ష్యంగా
# వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నాం

**తిరుపతి**

జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యంగా.. వేగంగా చర్యలు తీసుకుంటున్నామని ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. అందులో భాగంగా శ్రీసిటీ విస్తరణకు అదనంగా 2500 ఎకరాలను కేటాయించడానికి భూసేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతోందన్నారు. తిరుపతి కలెక్టరేట్‌లో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు తిరుమల పర్వత పాదాల చెంత నుంచి ఒబెరాయ్ తదితర హొటళ్లను దూరంగా తరలించేందుకు ప్రత్యామ్నాయ భూములు కేటాయిస్తున్నామన్నారు. కొత్తగా లులూ, మహీంద్రా, రహేజా, అట్మోస్ఫియర్ తదితర సంస్థలు జిల్లాకు వస్తున్నాయని వివరించారు. నాయుడుపేట వద్ద నూతన పరిశ్రమల ఏర్పాటుకు ఏపీఐఐసీ భూముల కేటాయింపులో అడ్డంకులను తొలగిస్తున్నామని వివరించారు. క్రిస్ సిటీలో రూ.1500 కోట్ల పనులు త్వరగా పూర్తి చేసేలా సమీక్షిస్తున్నామన్నారు. సాగరమాల రోడ్లు, రేణిగుంట–కడప, తిరుపతి–మదనపల్లె రోడ్డు వంటి రూ.6 వేల కోట్ల పనులను ఏడాదిలోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నడికుడి–శ్రీకాళహస్తి రైలు మార్గానికి భూసేకరణ ప్రక్రియ పూర్తి చేశామని, ఇక మిగిలింది రైల్వే పనులేనని స్పష్టం చేశారు.శాప్ చైర్మన్ రవినాయుడు అభ్యర్థన మేరకు తిరుపతి కలెక్టరేట్ సమీపంలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్సు నిర్మాణానికి 34 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఇక్కడ క్రీడా ప్రాంగణం నిర్మిస్తామన్నారు.

**తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు**

వేసవిలో తాగునీటి సమస్య, జిల్లా అభివృద్ధిపైన, పీజీఆర్ఎస్ అర్జీలపైన జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించామని మంత్రి వివరించారు. వేసవిలో ఉష్ణోగ్రతలు, వడగాడ్పుల తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. ఆ దృష్ట్యా తాగునీటి సమస్య తలెత్తకుండా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. పీజీఆర్ఎసకు వచ్చే ప్రతి అర్జీనీ పరిశీలించి సాధ్యాసాధ్యాల మేరకు పరిష్కరించేందుకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. రెవెన్యూ సదస్సుల్లో.. రీ సర్వేలో వచ్చిన అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. పీ4 సర్వేలో వెల్లడైన 20 శాతం మంది పేదలకు సాయం అందేలా ఎమ్మెల్యేలు చొరవ తీసుకుని పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, దాతలను ఒప్పించాలని కోరారు.

**'శెట్టిపల్లె' భూ వివాదానికి శాశ్వత పరిష్కారం**

తిరుపతిలోని శెట్టిపల్లె భూముల వివాదానికి త్వరలో శాశ్వత పరిష్కారం చూపినసస్తామని మంత్రి సత్యప్రసాద్ ప్రకటించారు. దశాబ్దాలుగా ఈ సమస్యకు పరిష్కారం దొరకలేదన్నారు. తమ ప్రభుత్వం రాగానే దీనిపై దృష్టి పెట్టిందని, జిల్లా అధికారులు నెలల తరబడీ కసరత్తు చేసి తుది పరిష్కారం దిశగా నివేదిక సిద్ధం చేశారన్నారు. కలెక్టర్, జేసీ, మున్సిపల్ కమిషనర్ ఇటీవల అమరావతికి వచ్చి ప్రభుత్వానికి నివేదించారన్నారు. త్వరలో శెట్టిపల్లి వాసులు శుభవార్త వింటారని, అక్కడ భూముల అనుభవదారులకు



హక్కులు కల్పించడంతో పాటు మోడల్ టౌన్‌షిప నిర్మిస్తామన్నారు.

**ఓటేరు చెరువుపై లోతుగా పరిశీలిస్తున్నాం**

తిరుపతి రూరల్ మండలంలోని ఓటేరు చెరువు భూముల వ్యవహారాన్ని లోతుగా పరిశీలిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఈ చెరువు భూములు పట్టా భూములని తొలుత రికార్డుల్లో నమోదైందని, తర్వాత చెరువని నమోదైందని, ఇలా భూముల స్వభావం రెవెన్యూ రికార్డుల్లో మార్పుచేర్పులకు గురైందని వివరించారు. ఈ వివాదం కోర్టులో ఉన్నందున ఎక్కువ మాట్లాడలేమన్నారు. రెవెన్యూ రికార్డులను కలెక్టర్ పరిశీలిస్తున్నారని, దానికనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఛ

**జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలిస్తాం!**

తిరుపతిలో జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు కేటాయిస్తుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించారు. ఇదివరకే జర్నలిస్టులు వినతిపత్రం ఇచ్చారన్నారు. 700 మంది దాకా ఉన్నారని, అందులో యూట్యూబ్ ఛానెళ్ళ ప్రతినిధులూ చాలా మంది వున్నారన్నారు. వడపోసి అర్హులైన జర్నలిస్టులకు న్యాయం చేస్తామన్నారు. మంత్రితో పాటు సమావేశంలో కలెక్టర్ వెంకటేశ్వర్, జేసీ శుభమ్ బన్సాల్, కమిషనర్ మౌర్య, చంద్రగిరి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు పులివర్తి నానీ, బొజ్జల సుధీర్‌రెడ్డి, విజయశ్రీ, ఏపీ యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, శాప్ ఛైర్మన్ రవినాయుడు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, టీడీపీ మీడియా కో ఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, నేతలు ఊకా విజయ్‌కుమార్, కోడూరు బాలసుబ్రమణ్యం, మబ్బు దేవనారాయణరెడ్డి, పులిగోరు మురళి, ఊట్ల సురేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**తిరుపతి డీసీ తీరుపై విచారణ**

తిరుపతి కార్పొరేషన్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ టీడీఆర్ బాండ్ల వ్యవహారంలో విచారణ సవ్యంగా సాగకుండా అడ్డుపడుతున్నారని ఫిర్యాదు వచ్చిందని మంత్రి వెల్లడించారు. వైసీపీ నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, ఇదివరకే ప్రభుత్వం బదిలీ చేసినా ఇంకా అక్కడే కొనసాగుతున్నారనీ తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై విచారించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**వినాయకసాగర్‌లో నిరసనలపై చట్టపరంగా చర్యలు**

ఇటీవల తిరుపతి వినాయకసాగర్ పార్కులో వైసీపీ శ్రేణులు అరగంట పాటు నాటకం ప్రదర్శించి సీఎంను, ప్రభుత్వాన్ని కించపరిచిన విషయమై చట్టపరంగా చర్యలుంటాయని మంత్రి సత్యప్రసాద్ తెలిపారు. దానిపై ఎస్పీకి కమిషనరు ఫిర్యాదు చేశారన్నారు. ఎవరి మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించినా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**'టీడీఆర్'పై సమగ్ర విచారణ చేపట్టండి**

తిరుపతిలోని 'టీడీఆర్' కుంభకోణంపై సమగ్ర విచారణ చేపట్టాలని పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు నరసింహయాదవ్, శాప్ చైర్మన్ రవినాయుడు, డిప్యూటీ మేయర్ ఆర్‌సీ మునికృష్ణ, విజయకుమార్, పులుగోరు మురళీకృష్ణారెడ్డి, జేబీ శ్రీనివాస్, ?శ్రీధర్‌వర్మ, హేమంత్ రాయల్ తదితరులు మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కోరారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఇన్‌ఛార్జి మంత్రి నిర్వహించిన గ్రీవెన్స్‌కు ప్రజలతో పాటు టీడీపీ శ్రేణుల నుంచీ ఫిర్యాదులు వెల్లువెత్తాయి. నగరపాలక సంస్థ కార్యాలయంలో 2019–24 మధ్యలో జరిగిన అవినీతిపై విచారణకు ప్రభుత్వం ఆదేశించినా ఇప్పటికీ స్పందనలేదన్నారు. మున్సిపాలిటీ, తుడాలో పాత అధికారులే కొనసాగుతున్నారని, అక్కడ ప్రక్షాళన చేయాలన్నారు. టీడీఆర్ బాండ్ల అక్రమాలపై చర్యలు తీసుకోవడానికి జాప్యం చేస్తున్నారని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమల స్థానికుల సమస్యలను పరిష్కరించాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మబ్బు దేవనారాయణరెడ్డి, బుల్లెట్ రమణ తదితరులు విజ్ఞప్తి చేశారు. తిరుపతి గంగ జాతర నిర్వహణకు కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు.

# చంద్రబాబు మెప్పు కోసం పని చేసే పోలీసులను వదలం

-మొదటిపేజీ తరువాయి

ఈ నియోజకవర్గంలో ఎందుకు ఈ ఘటన జరిగింది? ఎందుకు రాష్ట్రంలో ఈ పరిస్థితి నెలకొంది అన్నది ప్రతి ఒక్కరూ వాళ్ల గుండెలపై చేతులు వేసుకొని ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఇక్కడే లింగమయ్య భార్య ఉంది. తన భర్తను కోల్పోయిన బాధలో ఉంది. గత నెలలో రాష్ట్రంలో 57 చోట్ల ఉప ఎన్నికలు జరగాల్సి ఉండగా, 7చోట్ల చంద్రబాబుకు సానుకూల పరిస్థితి లేదు. మిగిలిన వాటిలో ఏకంగా 39 చోట్ల వైయస్సార్‌సీపీ గెలిచింది. వాటిలో చంద్రబాబుకు బలం లేదు. గెల్చిన వారంతా వైయస్సార్‌సీపీ సభ్యులే. ఫ్యాన్ గుర్తు గెల్చిన చోట చంద్రబాబుకు బలం లేదని తెలిసీ కూడా హింసను ప్రోత్సహిస్తూ, పోలీసులను తన వద్ద ఉన్న వాచ్‌మెన్ల కంటే హీనంగా వాడుకుంటున్నాడు.

రామగిరిలో ఏమి జరిగిందటే..

ఇదే రామగిరి మండలంలో ఎంపీపీ ఎన్నికకు సంబంధించి 10 మందికి గాను 9 మంది వైయస్ఆర్‌సీపీ ఎంపీటీసీలు గెలిచారు. ఇక్కడ ఎంపీపీ స్థానానికి నోటిఫికేషన్ వస్తే ఏ పార్టీకి ఎంపీపీ పదవి వస్తుంది? అయినా కూడా ఎందుకు ఇక్కడ చంద్రబాబు స్థానిక ప్రజాప్రతినిధులను రెచ్చగొట్టి చివరకు వైయస్సార్‌సీపీ సభ్యులను ప్రలోభపెట్టారు? వీళ్లంతా కోర్టుకు వెళ్లి తమకు ప్రాణ హాని ఉందని నోటీసులు తెచ్చుకున్నారు?. కోర్టు ఆదేశాలతో 8 మంది ఎంపీటీసీలను తీసుకువస్తుంటే మధ్యలో పోలీసుల రక్షణలో ఓటు వేయాల్సి ఉండగా, రామగిరి ఎస్ఐ సుధాకర్ వీళ్ల కాన్వాయ్‌లోకి వచ్చి ఆయన ఫోన్ నుంచి ఎమ్మెల్యేతో వీడియో కాల్ చేయించి మాట్లాడించారు. భారతమ్మ అనే ఎంపీటీసీ సభ్యురాలి అమ్మానాన్నను వీడియోకాల్‌లో చూపించి బెదిరించారు. ఆమె కన్నీరుమున్నీరుగా ఏడ్చింది. ఒక ఎస్ఐ చేసే పనేనా ఇది?. ప్రలోభాలకు లొంగకపోవడంతో, ఇక ఎన్నిక జరగకుండా కోరం లేదంటూ వాయిదా వేయించారు. ఇదే ఎస్ఐ ఎంపీటీసీలను టక్క నియోజకవర్గం పెనుకొండకు తీసుకెళ్లి బైండోవర్ చేశారు. అక్కడికి మా నాయకులు తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి, ఉషాశ్రీ చరణ్ వెళ్తే వీరిద్దరిపై కేసులు నమోదు చేశారు. అసలు వాళ్లు చేసిన తప్పేంటి? మా పార్టీకి చెందిన ఎంపీటీసీలను కిడ్నాప్ చేస్తుంటే అడ్డుకోవడం తప్పా? అందుకు వారిపై కేసులు పెడతారా?.



లింగమయ్య దారుణహత్య:

ఇన్ని చేసినా టీడీపీ గెలువదు కాబట్టి మండలంలో భయాందోళనకు గురి చేసేందుకు గత నెల 27, 28 తేదీల్లో జయచంద్రారెడ్డి ఇంటిపై దాడి చేశారు. కురుబ లింగమయ్య ఆ దాడిని అడ్డుకున్నారు. ఎంపీటీసీలను భయాందోళనకు గురి చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదు. 28వ తేదీ లింగమయ్య కొడుకుతో కలిసి బైక్‌పై వెళ్తుంటే దాడి చేశారు. కర్రలు, రాళ్లు, మచ్చు కత్తి తీసుకెళ్లి లింగమయ్యపై దాడి చేశారు. ఆ దాడిలో లింగమయ్య తల పగిలిపోయింది. ఈ సందర్భంగా ఏకంగా బేస్‌బాల్ బ్యాట్ విరిగిందంటే, ఏ స్థాయిలో హింసించారనేది అర్థం చేసుకోవచ్చు. ఇవన్నీ చేయకపోవడం న్యాయమా? ధర్మమేనా?:

అయ్యా చంద్రబాబు మీరు చేస్తున్నది న్యాయమేనా? ధర్మమేనా? ఈరోజు రాష్ట్రం బీహార్ కంటే దారుణంగా తయారవుతోంది. సిగ్గు లేకుండా అరాచకాలు చేస్తున్నారు. లింగమయ్య హత్య కేసులో పోలీసులు కేవలం ఇద్దరిపై మాత్రమే కేసు పెట్టారు. ఈ కేసులో క్రియాశీలంగా వ్యవహరించిన రమేష్‌నాయుడిపై ఎందుకు కేసు పెట్టలేదు? వారంతా ఎమ్మెల్యే బంధువులు కాబట్టి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రెచ్చగొట్టిన వ్యక్తులను ఎందుకు కేసుల నుంచి తప్పించారు? ఈ హత్యను ప్రోత్సహించిన ఎమ్మెల్యే, ఆమె కుమారుడిపై ఎందుకు కేసు పెట్టలేదు?.

ఫిర్యాదు చేసినా కూడా పోలీసులు ఎందుకు పట్టించుకోలేదు? ఎస్ఐ సుధాకర్ వీడియో కాల్స్‌తో ప్రతి ఎంపీటీసీని ప్రలోభపెట్టారు. ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఆయన ఫోన్ రికార్డులు ఎందుకు పరిగణలోకి తీసుకోలేదు. లింగమయ్య కొడుకుపై కూడా దాడి చేశారు. లింగమయ్య కొడుకు ఫిర్యాదు తీసుకోకుండా, లింగమయ్య భార్యకు చదువు రాదని ఆమెతో వేలిముద్రలు తీసుకున్నారు. పోలీసులు రాసుకున్న పేపర్‌పై భయపెట్టి వేలిముద్రలు బలవంతంగా వేయించుకున్నారు. కొడుకు స్టేట్‌మెంట్ తీసుకోలేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాజీ మంత్రులు ఉష శ్రీచరణ్ శంకర్ నారాయణ ఎంపీ మిథున్ రెడ్డి వేంపల్లి సతీష్ రెడ్డి అనంత వెంకటరామిరెడ్డి శ్రీధర్ రెడ్డి మక్బూల్ ఆలూరు సాంబశివరెడ్డి తలసిల రఘురాం తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి దీపిక వెంకటరామిరెడ్డి గోరంట్ల మాధవ్ తలారి రంగయ్యపెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అకీరా బర్త్‌డే రోజే..
## నా చిన్న కుమారుడికి ఇలా జరగడం బాధాకరం



-మొదటిపేజీ తరువాయి

ఉన్నప్పుడు ఈ ఘటన జరిగింది. అగ్నిప్రమాదం చిన్నదే అనుకున్నా.. తర్వాత దాని తీవ్రత తెలిసింది. నా పెద్ద కుమారుడు అకీరా పుట్టిన రోజే.. రెండో కుమారుడికి ఇలా జరగడం బాధాకరం. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్యం నిలకడగా ఉందంటున్నారు. పొగపీల్చడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్యంపై ప్రభావం ఉండొచ్చని చెబుతున్నారు. మా అబ్బాయి వయసు ఏడేళ్లు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడే భవనం నిర్మిస్తున్న కార్మికులు స్పందించి కాపాడారు. ఈ ఘటన గురించి తెలిసి నా భార్య షాక్‌లో ఉన్నారు. రాత్రి 9.30గంటలకు సింగపూర్ బయల్దేరుతా" అన్నారు.

మీ ఆశీస్సులతో మార్క్ శంకర్ కోలుకుంటున్నాడు..

తన చిన్నకుమారుడు మార్క్ శంకర్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నాడని పవన్ తెలిపారు. తన కుమారుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఎంతో మంది మంచి మనస్సుతో ఆశీస్సులు అందించడంతో మార్క్ క్రమంగా కోలుకుంటున్నాడని తెలిపారు. ప్రతిఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం రాత్రి ఓ ప్రకటన కూడా విడుదల చేశారు. "ఈ ప్రమాద విషయం తెలుసుకొని ప్రధాని మోదీ ఫోన్ చేసి మార్క్ ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేసి ధైర్యం చెప్పారు. సింగపూర్‌లో అవసరమైన సహకారం అందించాల్సిందిగా అక్కడి హైకమిషనర్‌కు దిశానిర్దేశం చేశారు. ఆయనకు నా హృదయ పూర్వకకృతజ్ఞతలు. సీఎం చంద్రబాబు ఫోన్ చేసి మాట్లాడారు. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ మాజీ సీఎం జగన్, తమిళనాడు మాజీ సీఎం పళనిస్వామి, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఏపీ ఉపసభాపతి రఘురామ కృష్ణరాజు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, దుర్గేష్, భాజపా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.కె లక్ష్మణ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీపీఐ నేత రామకృష్ణ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సహచర సినీనటులు, సినీరంగ ప్రముఖులు సామాజిక మాధ్యమాల ద్వారా, వివిధ మాధ్యమాల ద్వారా మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించిన నేతలు, కార్యకర్తలు.. ప్రతిఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నా" అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## పీ4 అమలుకు 'రాష్ట్ర స్థాయి సొసైటీ'

-మొదటిపేజీ తరువాయి

'బంగారు కుటుంబాలు'కు అవసరం అవుతుంది వంటి విషయాలు అన్నీ వెబ్‌సైట్‌లో పొందుపరచడంతో పారదర్శకంగా ఉంటుందని, పీ4పై విశ్వాసం మరింత పెరుగుతుందని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఆగస్ట్ 15 కల్లా 5 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మార్గదర్శి, బంగారు కుటుంబాల నమోదు చేపడుతున్నట్టు సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకోసం మిలాప్, డొనేట్‌కార్ట్, రంగ్‌దే సంస్థలు ప్లేయర్లుగా పీ4లో భాగస్వాములు అవుతున్నాయని తెలిపారు. దాతలు కుటుంబాలను, మండలాలను, గ్రామాలను కూడా దత్తత తీసుకోవడంతో పాటు, నిధులు సమకూర్చేలా పీ4 రూపకల్పన చేశామన్నారు. దాతలు తాము ఎవరికి ఆర్థికంగా సాయం చేయాలి అనుకుంటున్నారో... ఆన్ లైన్ ద్వారా కూడా వారికి సాయం అందించే అవకాశాన్ని కల్పించామన్నారు. దాతలు ముందుగా పీ4 ప్లాట్ ఫామ్ ద్వారా లాగిన్ అవ్వడంతో ప్రక్రియ ప్రారంభమవుందని చెప్పారు. ఆగస్ట్ నాటికి ఈ నమోదు ప్రక్రియ పూర్తి చేసి కార్యరూపం దాల్చేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను నిర్దేశించారు. వచ్చే ఉగాది నాటికల్లా పీ4 కార్యక్రమం ద్వారా ఏడాది కాలంలో ఏం సాధించామనే దానిపై వార్షిక ప్రగతి నివేదిక విడుదల చేయాలని స్పష్టం చేశారు.

## పోలవరం - బనకచర్ల ప్రాజెక్టు కోసం
## 'జలహారతి' కార్పొరేషన్ ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

వ్యవహరించనున్నారు. పోలవరం ప్రాజెక్టు నుంచి వరద జలాలను తరలించేలా పోలవరం – బనకచర్ల లింకు ప్రాజెక్టును రూపొందించనున్నారు. 80 లక్షల మందికి తాగునీటిని అందించేలా ఈ లింక్ ప్రాజెక్టును తీర్చిదిద్దుతున్నారు. కొత్తగా 3 లక్షల హెక్టార్ల ఆయకట్టు సాగులోకి వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. 9.14 లక్షల హెక్టార్లకు నీటిని ఇవ్వటంతో పాటు 20 టీఎంసీల మేర పరిశ్రమలకు ఇవ్వొచ్చని ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రాజెక్టుకు రూ.80,112 కోట్లు వ్యయం అవుతుందని అంచనా. గోదావరి బేసిన్‌లో వృథాగా పోతున్న వరద జలాలను లోటు ఉన్న ప్రాంతాలకు తరలించేలా లింకు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. పల్నాడు జిల్లా బొల్లాపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి బనకచర్ల రెగ్యులేటర్ వరకూ నీటిని తరలించేలా ప్రణాళిక రూపొందించనున్నారు. దాదాపు 150 టీఎంసీల వరకూ నీటిని తరలించేందుకు ఆస్కారం ఉందని.. లోటు ఉన్న జిల్లాలకు ఈ వరద జలాలను వినియోగించుకోవచ్చని యోచిస్తున్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉండే రాయలసీమ జిల్లాలకు నీటిని అందించేలా ఈ ప్రాజెక్టు ఉపకరిస్తుందని ప్రభుత్వం చెబుతోంది. పోలవరం – బనకచర్ల రెగ్యులేటర్‌కు కాలువలు, ఎత్తిపోతల పథకాలు, భూగర్భ పైప్ లైన్లు, సొరంగాల ద్వారా నల్లమల నుంచి నీటిని తరలించాల్సి ఉంటుందని పేర్కొంది. దీని కోసం ఓ ప్రత్యేక వాహక సంస్థగా జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టుగా దీన్ని తీర్చిదిద్దాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఎస్పీవీగా బహిరంగ మార్కెట్ల నుంచి నిధులు సేకరించేందుకు అవకాశం ఉందని వెల్లడించింది.

# ఆక్వా రైతులకు గట్టి ఎదురుదెబ్బ

**ఏలూరు :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న కీలక నిర్ణయం వల్ల ఆంధ్రప్రదేశ్ ఆక్వా రైతులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా దిగుమతులపై సుంకాలను 3% నుండి 26% వరకు పెంచడంతో, ఏపీ నుంచి ఎగుమతి అయ్యే వనామీ రొయ్యల ధర ఒక్కసారిగా పడిపోయింది. దీని ప్రభావంతో రూ. లక్ష విలువైన రొయ్యలు ఇప్పుడు లక్షా 26 వేలు ఖర్చవుతుండగా, రవాణా, ప్యాకింగ్ తో కలిపి మొత్తం ఖర్చు 50% పెరిగిపోయింది. ఇక ఎగుమతి దారులు ధరలు కేజీకి రూ. 30 నుంచి 50 వరకు తగ్గించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గతంలో 100 కౌంట్ రొయ్య ధర రూ. 250 ఉండగా, ఇప్పుడు అది రూ. 210కి పడిపోయింది. ఈ నెల 9వ తేదీ నుంచి అమెరికా సుంకం అమల్లోకి రానుంది. ఏటా ఏపీ నుంచి 17.2 లక్షల టన్నుల వనామీ రొయ్యలు అమెరికాకు ఎగుమతి అవుతుండగా, ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలోనే రోజుకు 2 వేల టన్నులు వెళుతున్నాయి. రైతుల ఆందోళనల నేపథ్యంలో, సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ రాశారు. రొయ్యలపై సుంకాల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. మత్స్యరంగం ఏపీ జీడీపీలో 11% వాటాతో కీలకంగా ఉందని, ఈ సంక్షోభ సమయంలో రైతులకు అండగా ఉండాలని ఆయన లేఖలో వివరించారు. అధిక సుంకాల వల్ల విదేశీ ఆర్డర్లు రద్దవుతుండటంతో పాటు, గిడ్డంగుల్లో నిల్వ స్థలాలు కూడా లేవని ఆయన వెల్లడించారు. ఇక కేంద్రం ఆక్వా రైతులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ భరోసా ఇచ్చారు. అయితే, రైతులు ఇబ్బందుల్లో ఉన్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న వ్యాపారవర్గాలే ధరలు కుదించే సిండికేట్‌గా మారారని ఆరోపిస్తూ, రైతులకు అండగా పోరాడతామని స్పష్టం చేశారు.

ప్రభుత్వమే దోచుకుంటుంది...

ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు పట్టించుకోవడం లేదని మాజీ సీఎం జగన్ ప్రశ్నించారు. 100 కౌంట్ రొయ్యల ధర అకస్మాత్తుగా రూ.280 నుంచి దాదాపు రూ.200–రూ.210కి పడిపోయిందని చెప్పారు. చంద్రబాబు నాయుడు ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో ఉంటే నిద్రపోతున్నారా? అమెరికా టారిఫ్‌ల దెబ్బ ఒకటైతే, ఆపేరు చెప్పి మీ పార్టీకి చెందిన వ్యాపారులంతా సిండికేట్ అయి రైతులను దోచుకుతింటుంటే ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? రోజు రోజుకూ ధరలు పతనం అవుతున్నా ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకోవడం లేదు? ప్రభుత్వ స్థాయిలో ఒక రివ్యూ చేసి, గట్టి చర్యలు ఎందుకు తీసుకోవడంలేదు? రైతులంతా గగ్గోలు పెడితే, మీడియా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలదీస్తే కేంద్రానికి ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం? ఇక ప్రభుత్వం ఉండీ ఏం లాభం? 100 కౌంట్ రొయ్యల ధర అకస్మాత్తుగా రూ.280 నుంచి దాదాపు రూ.200– 210కి పడిపోయింది. ఈ ధరలు ఇంకా తగ్గుతున్నా, క్రాప్ హాలిడే తప్ప వేరే మార్గం లేదని రైతులు కన్నీళ్లు పెడుతున్నా ఈ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు? కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు ధాన్యం, పత్తి, పొగాకు, మిర్చి, కంది, పెసలు, మినుము, అరటి, టమోటా ఇలా ప్రతి పంటకూ గిట్టుబాటు ధర లేకుండా పోయింది. దళారులు రైతుల కష్టాన్ని దోచుకుతింటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సమస్యలను ప్రస్తావిస్తే మీ ప్రభుత్వం ఎదురుదాడి చేసి తప్పించుకుంటోంది తప్ప ఎక్కడా బాధ్యత తీసుకోవడంలేదు. ఇప్పుడు ఆక్వా విషయంలోనూ అంతే. ఎగుమతుల్లోనూ, అలాగే విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించడంలోనూ రాష్ట్ర ఆక్వారంగం దేశంలోనే నంబర్ వన్. అలాంటి రంగాన్ని మరింతగా ఆదుకోవడానికి ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీని మా హయాంలో ఏర్పాటు చేశాం. ఆక్వా సీడ్, ఫీడ్ ధరలను నియంత్రించడంతోపాటు నాణ్యత పాటించేలా ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చాం. సిండికేట్‌గా మారి దోపిడీచేసే విధానాలకు చెక్ పెడుతూ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా రొయ్యలకు ధరలు నిర్ణయించాం. కొవిడ్ సమయంలో దాదాపు ఐదేళ్ల క్రితం 100 కౌంట్‌కు, ఆ రోజుల్లో కనీస ధరగా రూ.210లు నిర్ణయించి రైతులకు బాసటగా నిలిచాం. మూడుసార్లు ఫీడ్ ధరలు తగ్గించాం. ఇప్పుడు ఫిష్ ఆయిల్, సోయాబీన్ సహా ముడిసరుకుల దిగుమతులపై సుంకం దాదాపు 15% నుంచి 5% తగ్గినా ఈ కూటమి ప్రభుత్వంలో ఫీడ్ ధరలు ఒక్కపైసా కూడా తగ్గలేదు. మేం ఏర్పాటు చేసిన నియంత్రణ బోర్డు అందుబాటులో ఉన్నాసరే రేట్లు తగ్గడంలేదు. గతంలో చంద్రబాబు హయాంలో ఆక్వాజోన్ పరిధిలో కేవలం 80–90వేల ఎకరాలు ఉంటే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ జోన్ పరిధిలోకి 4.22 లక్షల ఎకరాలు తీసుకువచ్చాం. ఆక్వా రంగంలో మొత్తం 64వేల విద్యుత్ కనెక్షన్లు ఉంటే అందులో జోన్ పరిధిలో ఉన్న 54వేల కనెక్షన్లకు రూ.1.50కే యూనిట్ కరెంటు అందించాం. దీనికోసం రూ.3,640 కోట్లు సబ్సిడీ కింద ఖర్చుచేశాం. ఆక్వాజోన్స్‌లో ఉన్న ఆర్బీకేల్లో ఫిషరీస్ గ్రాడ్యుయేట్లను ఆక్వా అసిస్టెంట్లుగా నియమించి రైతుకు చేదోడుగా నిలిచి, ఎప్పుడు సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం చూపించాం. ఇప్పుడు ఆర్బీకే వ్యవస్థను నాశనం చేసి, అత్యధికంగా ఆర్జిస్తున్న రంగాన్ని దెబ్బతీస్తున్నారు. చంద్రబాబు.. ఇప్పటికైనా కళ్లు తెరవండి. వెంటనే రొయ్యలకు ధరలు ప్రకటించి, ధరల పతనాన్ని అడ్డుకోండి. అమెరికా టారిఫ్‌ల పేరుతో రైతుల్ని దోచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి. ఈ టారిఫ్‌లు అన్నవి కేవలం మన దేశానికి మాత్రమే పరిమితమైనవి కావు, ఇక ముందుకూడా ఇవి కొనసాగుతాయి. ఊరికే ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం కాదు" అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

# వైసీపీలో రెడ్డి - నాన్ రెడ్డి వార్

**విజయవాడ :** జగన్ ఎక్కడ మాట్లాడినా అతను నోట్లోంచి వచ్చే మాట నా ఎస్సీలు? నా బీసీలు. ఈ నా ఎస్సీలు నా బీసీలు డైలాగే మొన్నటి ఎన్నికల్లో జగన్ కొంపముంచింది. వైసీపీలో పేరుకి ఎస్సీలు, బీసీలు నామస్మరణ చేస్తారే తప్ప?. నడిపించేదంతా రెడ్లే. ఎవరు అవునన్నా కాదన్నా వైసీపీ రెడ్ల పార్టీయే. ఈ మాట బయట జనం మాట్లాడుకునేదే కాదు పార్టీలో కూడా అందరూ ఇదే మాట్లాడుకుంటూ ఉంటారు. ఇప్పుడు వైసీపీలో రెడ్డి నాన్ రెడ్డి వార్ రోజు రోజుకి ముదురుతోంది. పార్టీలో రెడ్లకు ప్రాధాన్యం తగ్గించకపోతే భవిష్యత్తు కష్టమవుతుందని ఓపెన్ గానే మిగిలిన కులాల వాళ్లు మాట్లాడేసుకుంటున్నారు. 2019?.24 మధ్య జగన్ పాలన అంతా రెడ్డి రాజ్యమే నడిచింది. ఓటమి తర్వాత పార్టీలో మిగిలిన కులాలు ఓపెన్ గానే రెడ్డి వ్యతిరేక స్వరం వినిపిస్తున్నాయి. ఏపీ రాజకీయాలను రెండు అగ్రకులాలు శాసిస్తున్నాఅనేది జగమెరిగిన సత్యం. వైసీపీ అంటే రెడ్ల పార్టీ. టిడిపి అంటే కమ్మ వాళ్ల పార్టీ. దీనిలో మరో వాదనే లేదు. 2009లో పి అర్ పి?..2014లో జనసేన వచ్చినప్పుడు మాత్రమే కాపులకు కూడా ఒక పార్టీ ఉంది అని జనం మాట్లాడుకున్నారూ. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాపులు పవన్ కళ్యాణ్ కోసం పూర్తిగా జనసేనతో నిలబడ్డారు. పవన్ కళ్యాణ్ కోసమే మూకుమ్మడిగా టిడిపికి కూడా ఓటు వేశారు. మనం ఎన్ని కబుర్లు చెప్పుకున్న ఏపీ రాజకీయాల్ని కమ్మ, రెడ్డి కులాలే ఈరోజుకి శాసిస్తున్నాయి. తెలుగుదేశం వ్యవహార శైలి వైసీపీకి భిన్నంగా ఉంటుంది. టిడిపి అధినాయకత్వం ఎప్పటికీ కమ్మ కులం చేతిలోనే ఉంటుంది. టిడిపి అధ్యక్షుడిగా ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ,చంద్రబాబు కుటుంబీకులే అవుతారు. అంతేకాక కమ్మ సామాజిక వర్గం ఒక ఓజోన్ లేయర్ లాగా టిడిపిని కాపాడుకుంటూ వస్తుంది. అయితే ఈ భావన ఎక్కడా కనిపించకుండా టిడిపి మొదటినుంచి బీసీలకు, ఇతర కులాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లుగా కలరింగ్ చూపిస్తుంది. అందుకే బీసీ కులస్తుడైన అచ్చం నాయుడిని రాష్ట్ర అధ్యక్షుడిగా తెర పై పెడతారు. బీసీలకు ఎస్సీలకు పార్టీలో, ప్రభుత్వంలో ప్రాధాన్యం ఇస్తున్నట్లే చూపిస్తారు. అంతేకాదు వాళ్ళకి సముచిత గౌరవం కూడా ఉంటుంది. అందువల్ల టిడిపిలో కుల పరమైన అసంతృప్తి సాధ్యమైనంత వరకు రాదు. వైసీపీ విషయానికొస్తే అలా ఉండదు. అది 100% రెడ్ల పార్టీ. ఎవరు ఎలా అనుకున్నా కూడా రెడ్ల కి అన్ని స్థాయిల్లోనూ ప్రాధాన్యం ఇస్తారు. పైకి మాత్రం జగన్మోహన్ రెడ్డి నా ఎస్సీలు, నా బీసీలు అని గట్టిగా అరుస్తుంటాడు. ఆ పార్టీలో ఎస్సీలు, బీసీలు నిర్ణయాత్మక శక్తి కానే కాదు. జగన్ సీఎం గా ఉన్నప్పుడు ఐదుగురు డమ్మీ డిప్యూటీ సీఎం లను పెట్టాడు. ఎస్సీలు ,బీసీలు, ఎస్సీలకు ప్రాధాన్యమిస్తూ డిప్యూటీ సీఎం పదవులు వాళ్ల కేటాయించాడు. కానీ వాళ్లు పూర్తిగా డమ్మీలనే విషయంబయట అందరికీ తెలుసు. అసలు రాజ్యాంగంలోనే లేని డిప్యూటీ సీఎం ఏ కులం వాడికి ఇచ్చినా ఒకటే. ఆ పోస్టుకి ప్రత్యేకంగా పవర్స్ ఉండవు. అది అందరిలాంటి మంత్రి పదవమే. ఇక వైసీపీలో రెడ్ల ఆధిపత్యం ఎలా ఉంటుంది అనడానికి ఆ పార్టీలో రీజనల్ ఇన్చార్జిల నియామకమే ఒక ఉదాహరణ. పార్టీకి జగన్ మోహన్ రెడ్డి సెంటర్ పోల్ అయితే నాలుగు స్తంభాలాగా విజయ సాయి రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యవహరించేవారు. ఉత్తరాంధ్రాకి ఇన్చార్జిగా జగన్?. విజయ్ సాయి రెడ్డిని నియమించాడు. అలాగే రాయలసీమకి ఇంచార్జిగా సజ్జల ఉండేవాడు. కోస్తా జిల్లాలకు మిథున్ రెడ్డి ఇన్చార్జిగా ఉండేవాడు. అసలు విజయసాయిరెడ్డి అనే వ్యక్తికి ఉత్తరాంధ్రకి సంబంధం ఏమిటో ఎవరికి తెలియదు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నన్నాళ్ళు విజయ్ సాయి రెడ్డి ఉత్తరాంధ్ర జిల్లాలకు ముఖ్యమంత్రి లా వ్యవహరించాడు. ప్రతి వ్యాపారంలో, రియల్ ఎస్టేట్లో ఆయన వేలు పెట్టాడు. ఉత్తరాంధ్రని అల్లకల్లోలం చేసి వదిలిపెట్టాడు. అక్కడ వైసీపీ దారుణ ఓటమికి విజయ్ సాయి రెడ్డి ప్రధాన కారణం. ఇక మిథున్ రెడ్డికి కోస్తా జిల్లాలకి ఏ సంబంధము ఎవరికీ అర్థం కాదు. సాయిరెడ్డి అంతా అల్లకల్లోలం చేయకపోయినా మిథున్ రెడ్డికి కోస్తా జిల్లాల పాలిటిక్స్ అసలు అర్థం కాలేదు. కోస్తా జిల్లాల్లో మిథున్ పూర్తిగా వైఫల్యం చెందాడు. ఇక సజ్జల రాయలసీమ వ్యవహారాలను పట్టించుకున్నదే లేదు. ఆయన నెంబర్ 2 లా వ్యవహరించి మొత్తం పార్టీని ముంచాడు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో మిగిలిన రెడ్లు అంతా సామంత రాజుల్లా వ్యవహరించారు. చివరికి ఓటమి తర్వాత కూడా మళ్లీ సాయిరెడ్డి నేను తీసుకెళ్లి ఉత్తరాంధ్రకి ఇంచార్జిగా పెట్టాడు జగన్. ఆ ప్రాంతం నాశనం అయిన?.. తన పార్టీ నాశనం అయిన కూడా సాయిరెడ్డి పై మమకారం పోలేదు జగన్ రెడ్డికి. సాయి రెడ్డి నిష్క్రమణ తర్వాత జ్ఞానోదయం అయ్యింది. చివరికి కాపు కులస్తుడైన కురసాల కన్నబాబుని ఇప్పుడు ఉత్తరాంధ్రకి ఇంచార్జిగా పెట్టారు. ఇది కేవలం ఉత్తరాంధ్రకి సంబంధించిన వ్యవహారమే కాదు పార్టీలో ఇప్పటికీ రెడ్ల హవాయే నడుస్తుందని మిగిలిన కులాల నాయకులు

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No: APTEL/2020/15905



# మీ కుటుంబం కోసం బాధ్యతగా వాహనాలు నడపండి

## ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు

చిత్తూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 8

మద్యం తాగి వాహనాలు నడిపిన 21 మందికి 10,000 చొప్పున 2,10,000/- రూ. జరిమానా విధింపు.జిల్లా ఎస్పీ వి.ఎన్ మణికంఠ చందోలు, ఐపీఎస్ ఆదేశాల మేరకు చిత్తూరు సబ్ డివిజన్ డి.ఎస్పీ టి.సాయినాథ్ ఆద్వర్యంలో చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్య బాబు నిన్నటి దినం వాహన తనిఖీ చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 21 మంది పట్టుబడ్డారు.వీరిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ఈ రోజు ఉదయం ప్రవేశపెట్టగా జడ్జ్ కుమారి ఉమా దేవి గారు వాహనదారులకు 21 మందికి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున మొత్తం 2,10,000/- రూ.లు



జరిమానా విధించడం జరిగింది.ఈ 1 సం. 4 నెలల వ్యవధిలో చిత్తూరు ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపిన 889 మందికి సుమారు 88.9 లక్షల రూపాయల ఫైన్ విధించడం జరిగింది.రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లా లోని ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుంది.మద్యం సేవించిన వ్యక్తి డ్రైవింగ్ చేయడం పై సెక్షన్ 185 క్రింద మొదటి సారి నేరం చేస్తే రూ. 10,000/- జరిమానా, లేదా 6 నెలల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చు, రెండవ సారి నేరం చేస్తే రూ.15,000/- లేదా 3 సం.ల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చునని కావున వాహనం నడిపే సమయంలో వాహనదారులు రోడ్డు భద్రతా మరియు రహదారి నిభందనలు తప్పక పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా ఉండాలని ఇన్స్పెక్టర్ కోరారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులుకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 08

కనిగిరి శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఇంటొస్ లెవల్-2. ఒలంపియాడ్ పరీక్ష ఫలితాలల్లో ప్రధమ విద్యార్థులకు లాప్ టాప్ మరియు టాబ్ మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి చేతులు మీదిగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యానాదివెట్టు లో గ్రామసభ (రికార్డుల పరిశీలన) గూడలవారిపాలెం, సాతంబేడులో పైలట్ విలేజ్ రి సర్వే.









వరదయ్య పాలెం స్వర్ణ సాగరం ఏప్రిల్ 08

వరదయ్య పాలెం :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రాజెక్టు కార్యక్రమము ను మంగళవారం వరదయ్యపాలెం మండలంలోని యానాది వెట్టు, లో గ్రామ సభ (రికార్డుల పరిశీలన) కార్యక్రమం తహసీల్దార్ రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగింది, తరువాత గూడలవారి పాలెం లో పైలట్ ప్రాజెక్టు కార్యక్రమం,ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమను ను గూడల వారి పాలెం సర్పంచ్ చంద్రా రెడ్డి, రైతుల ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమం కు తహసీల్దార్ రాజశేఖర్, సూళ్లూరుపేట డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ బి ప్రసాద్ రావు, మండల భూ సర్వేఅధికారి వెంకటరమణయ్య, ప్రాజెక్టు రీ సర్వే పై ప్రజలకు అవగాహన కల్పించారు . రీ సర్వే ద్వారా భూ వివాదాలకు తెరపడుతుందని, భూతగాదాలను రూపుమాపచ్చని, నిక్కచ్చి కొలతలతో హద్దులు గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు చలపతి, మాధవి, గ్రామ సర్వేర్లు రూప్ చందు, హరీష్, మునస్వామి, మణి కంద, దొరస్వామి,హేమంత్, ఉదయ్, చందు, జయ సాయి, బాల ముంచంద్రా రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగు లకు అండగా దివ్యాంగుల హక్కుల చట్టం 2016.



చిత్తూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 8

ఈరోజు చిత్తూరు కలెక్టర్ ఆఫీస్ నందు డిఆర్ఓ మరియు దివ్యాంగుల శాఖ ఏడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన డి ఎల్ సి కమిటీ సమావేశంలో దివ్యాంగుల హక్కుల చట్టం 2016 గురించి పలు అంశాలను చర్చించి, జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖ అధికారులకు దిశా నిర్దేశములు ఇచ్చారు. వికలాంగుల హక్కుల చట్టం 2016 లో ముఖ్య అంశాలు 1. సెక్షన్ 7/4 ఏబిసిడి ప్రకారం వికలాంగులపై వేధింపులు హింస, దోపిడీ, ఇతర అఘాయిత్యాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకునే బాధ్యతల నుండి పోలీసు అధికారి తప్పించుకునే అవకాశం లేదు.2. సెక్షన్ 35 ప్రకారం ప్రైవేట్ సంస్థల్లో ఐదు పర్సెంట్ ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం ప్రోత్సహించాలి.3. సెక్షన్ 92 ప్రకారం వికలాంగులను కించపరిచిన, అవమానించిన, భయపెట్టిన, మాన మర్యాదలు భంగపరిచిన, పెత్తనం చేసిన, లైంగికంగా దాడి చేసిన, గాయపరిచిన, భావజాలంపై దాడి చేసిన, సహాయ పరికరాన్ని ధ్వంసం చేసిన ఆరు నెలల నుండి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడును. ఇలాంటి మరెన్నో ప్రయోజనాలను వికలాంగుల హక్కుల చట్టం 2016 దివ్యాంగులకు కల్పిస్తున్నదని సమావేశంలో చట్టము వివరాలను తెలియజేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇలా డి ఎల్ సి కమిటీ మీటింగ్ జరుగుతుందని, ఈ సమావేశాలలో వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడు వాసాల శివకుమార్, రాష్ట్ర అధ్యక్షులు మురళి, అధికార ప్రతినిధి లీలావతి నాయుడు, ఉపాధ్యక్షుడు చిన్న గుర్రప్ప మరియు జిల్లా ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కారణిలో సచివాలయం ఏర్పాటు పై విచారణ.

## గ్రామస్తులను విచారిస్తున్న ఎంపీడీవో త్రివిక్రమ్ రావు

బుచ్చినాయుడుకండ్రిగ స్వర్ణ సాగరం ఏప్రిల్ 8



మండలంలోని కారణి గ్రామపంచాయతీలో సచివాలయం ఏర్పాటుపై మంగళవారం ఎంపీడీఓ త్రివిక్రమ రావు గ్రామస్తులను విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంచనపు త్తూరు, కారణి, నెరిణికండ్రిగ గ్రామపంచాయతీలను కలిపి కంచనపుత్తూరు గ్రామంలో గ్రామ సచివాలయాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అయితే ప్రభుత్వ లెక్కల్లో కారణి గ్రామపంచాయతీలో గ్రామ సచివాలయం ఉన్నట్లు ఉందన్నారు. ఇప్పుడు సర్పంచ్ పద్మమ్మ, కందేరి కార్తీక్ నాయుడు కంచనపుత్తూరు గ్రామంలో ఉన్న సచివాలయాన్ని కారణి గ్రామంలో ఏర్పాటు చేయాలని సీఎంఓ కార్యాలయంలో ఫిర్యాదు చేసారని తెలిపారు. దీనితో సీఎంఓ కార్యాలయం అధికారులు కారణి గ్రామంలో సచివాలయం ఏర్పాటుపై విచారణ చేసి వివరాలను అందించాలని ఆదేశించారన్నారు. దీనితో గ్రామంలోని గ్రామస్తులను విచారించటం జరిగిందని, వివరాలను సీఎంఓ కార్యాలయానికి పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బంగారు బిస్కెట్లు దొంగతనం చేసిన ఐదుగురు వ్యక్తులు అరెస్టు

వి.కోట స్వర్ణ సాగరం ఏప్రిల్ 08:-

చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో కర్ణాటక రాష్ట్రం కె.జి.ఫ్ టౌన్ లో నివాసం ఉంటున్న దీఫక్ కుమార్ KAO8 M. 9873 నంబరు గల మారుతి సుజుకీ సియాజ్ కారు లో 02.04.2025వ తేదిన రాత్రి సుమారు 8.45 గంటల సమయంలో వి.కోట మండలం, నాయకనేరి ఘాట్ లో కారును అడ్డగించి కారులో ఉన్న 5 బంగారు బిస్కెట్లు బరువు సుమారు 3.394కేజీల బంగారం ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకొని వెళ్ళారు. ఈ కేసు విచారణలో భాగంగా కేజీఎఫ్ టౌన్ లో ఉన్న జయపాల్, కారు డ్రైవర్ గా ఉన్న ముక్రమ్ లు కలిసి దొంగతనానికి ప్లాన్ చేశారు మొత్తం ఈ కేసులో 14 మంది నిందితులు పాల్గొన్నారు. అందులో భాగంగా 05.04.2025 వ తేదిన మధ్యాహ్నం వి.కోట మండలం, రాఘవపల్లి గ్రామ సమీపంలోని విద్యుత్ సబ్-స్టేషన్ ముందర వి.కోట పలమనేరు జాతీయ రహదారిపై వి.కోట అర్బన్ పీ.ఎస్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ రెడ్డి వారు మరియు వారి సిబ్బంది తో వాహనాలు తనిఖీ చేస్తుడగా %ఖూా 04 వీఖ% 6825 నంబరు గల ఇన్నోవా కారులో కేజీఎఫ్ పట్టణానికి చెందిన జయపాల్, ముక్రమ్, బాబు మరియు షణ్ముగం వారి దగ్గర ఉన్న 5 బంగారు బిస్కెట్లు సుమారు 3.394కేజీలు నేరానికి ఉపయోగించిన ఇన్నోవా కారును స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేయడం జరిగింది. ముద్దాయిల వివరములు

ఐదుగురు వ్యక్తులు అరెస్టు
నింధితుల వివరములు:

1. పి. వేదాచలం, వయస్సు 44 సం.రాలు, 8/0 పన్నీర్ సెల్వం, కలిపెటై గ్రామం, సాత్కర్ పోస్టు, పెర్నంబట్టు, వేలూరు జిల్లా, తమిళనాడు రాష్ట్రం,
2. కుమరేసన్ ఏ పటాస్, వయస్సు 39 సం.రాలు, 5/0 పెరుమాళ్, మసిగం గ్రామం & పోస్టు, పెర్నంబట్టు, వేలూరు జిల్లా, తమిళనాడు రాష్ట్రం,
3. రంజిత్ శంకర్, వయస్సు 35సం.రాలు, 5/0 శంకర్, కలిపేట గ్రామం, సాత్కర్ పోస్టు, గుడియాత్తం తాలూకా, వేలూరు జిల్లా, తమిళనాడు రాష్ట్రం,
4. దీపన్ చక్రవర్తి విజయన్ దిబాన్ చక్రవర్తి, వయస్సు 42 సం.రాలు, విజియన్ బంగారు, కలిపేట గ్రామం, సాత్కర్ పోస్టు, గుడియాత్తం తాలూకా, వేలూరు జిల్లా, తమిళనాడు రాష్ట్రం,
5. సూరవేల్ మరి వేలు, వయస్సు 48 సం.రాలు, ం/ మరి, కలిపేట గ్రామం, సాత్కర్ పోస్టు, గుడియాత్తం తాలూకా, వేలూరు జిల్లా, తమిళనాడు రాష్ట్రం,అందులో భాగంగా పై కనిన ముద్దాయిలు నిన్నటి దినం అనగా 07.04.2025 వ తేదిన సాయంత్రం నాయకనేర్ రిజర్వు ఫారెస్ట్ ఘాట్ లోని వి.కోట పేర్నంబట్టు జాతీయ రహదారి లోని శ్రీ ఆంజనేయస్వామి గుడి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్నారనే సమాచారంతో వీరిని ??పట్టుకొని అరెస్టు చేయడమైనది. పై కేసులో పాల్గొని ఇంకా మిగిలిన 04 నిందితులను అరెస్టు చేయాల్సి వుందని తెలిపారు.



తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# అంగన్వాడి చిన్నారులకు అస్వస్థత...



పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 8.

మండలంలోని కానూరు గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రం నందు 6 మంది చిన్నారులు ఫుడ్ పాయిజన్ కావడంతో అస్వస్థకు గురైనారు. స్థానికుల సమాచారం మేరకు వివరాలు. మంగళవారం మధ్యాహ్నం పులిహోర తిన్న చిన్నారులు గంట వ్యవది లో వాంతులు చేసుకున్నారు. చిన్నారులు తల్లిదండ్రులు హుటాహుటిన చికిత్సల కోసం నాయుడుపేటకు తరలించారు. సమాచారం అందుకున్న సిడిపిఓ ఉమామహేశ్వరి నాయుడుపేట సిఐ సంగమేశ్వర రావు ఆసుపత్రికి చేరుకుని చిన్నారుల ఆరోగ్యంపై ఆరా తీశారు. ఫుడ్ పాయిజన్ కావడం వల్ల చిన్నారులు అస్వస్థతకు గురైనట్లు అక్కడ వైద్యులు తెలిపారు. మెరుగైన వైద్యం అందించి చిన్నారులను వైద్యుల పరిరక్షణలో ఉంచుకున్నారు.

# పంచాయతీ పాలనానైపుణ్యాభివృద్ధికి ఐఐయం వర్క్ షాప్ ప్రయోజనకరం..



జెడ్పిటిసి నన్నం ప్రిస్కిల్లా.....

పెళ్ళకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 8.

సమర్థవంతమైన పంచాయతీ పాలనలో నాయకత్వ నిర్వహణ నైపుణ్యాభివృద్ధి అంశాలపై హర్యాణలోని రూహ్తక్ యూనివర్సిటీలో జరుగుతున్న ఐఐఎం వర్క్ షాప్ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు చాలా ప్రయోజనకరమని పెళ్లకూరు జడ్పిటిసి సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా వెల్లడించారు.ఈనెల 7నుండి 11వ తేదీ వరకు హర్యాణలోని రూహతాక్ యూనివర్సిటీలో సమర్థవంతమైన పంచాయతీ పాలనలో నాయకత్వ నిర్వహణ నైపుణ్యాల అభివృద్ధి పై దేశ వ్యాప్తంగా ఎన్నికైన ప్రతినిధులతో వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. ఈవర్క్ షాప్ కు పెళ్ళకూరు జడ్.పి.టి.సీ సభ్యురాలు ప్రిస్కిల్లా ను ఎంపిక చేశారు. ఐ ఐ ఎం వర్క్ షాప్ లో పాల్గొన్న ప్రిస్కిల్లా సమర్థవంతమైన పంచాయతీ పాలనలో నాయకత్వ నిర్వహణ నైపుణ్యాల అభివృద్ధిపై తదితర అంశాలపై చర్చించారు.ఐ ఐ ఎం చర్చా వేదికలో పాల్గొని సమర్థవంతమైన పంచాయతీ పాలన లాంటి అంశాల పై చర్చించేందుకు అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, నెల్లూరు జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు .

# కరియమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న



గుడిబండ స్వర్ణ సాగరం ఏప్రిల్ 08

మండల కేంద్రమైన మద్దనకుంట గ్రామంలో వెలసిన శ్రీ కరియమ్మ దేవి జాతర మహోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే కె ఈరన్న మరియు తనయుడు సునీల్ కుమార్ హాజరు అయినారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించడం జరిగినది. అనంతరం గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ వారి స్వగృహానికి వెళ్లి విందు కార్యక్రమంలో పాల్గొని స్థానిక నాయకులతో సమావేశం అయ్యి పార్టీస్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ ఈరన్న తనయుడు సునీల్ కుమార్ ను శాలువాలతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమంత రాయప్ప పలారం నాగరాజు పలారం హనుమంతరాయప్ప బీటీపల్లి రంగనాథ్ చిగతుర్తి రఘునాథ్ మద్దనకుంట మనోజ్ చంద్రప్ప తదితర తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ రాజకీయ పునాది హత్య రాజకీయాలతో ప్రారంభమైంది

### ఆయన హత్యా రాజకీయాల గురించి, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం దయ్యాలు సిగ్గుపడుతున్నది

### చిత్తూరు జిల్లా టిడిపి నాయకులు

స్వర్ణసాగరం చిత్తూరు ఏప్రిల్-8

జగన్ మోహన్ రెడ్డి రాజకీయ జీవితమే హత్యా రాజకీయాలతో ప్రారంభమైందని, ఆయన రాజకీయ పునాది సమాదుల నుండి ప్రారంభమైందని, చిత్తూరు జిల్లా టిడిపి నాయకులు అగ్రహం వ్యక్తం చేశారు. అనంతపూర్ జిల్లా, రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలంలో వైసీపీ కార్యకర్తను హత్య చేశారని పర్యటించినటువంటి జగన్మోహన్ రెడ్డి, పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీపైన, చంద్రబాబు నాయుడు, పైన పోలీసుల పైన పూనకం వచ్చినట్టు, గొంతు చించుకోవటం అతని యొక్క మానసిక స్థితిని తెలియజేస్తుంది. ముఖ్యంగా హత్యా రాజకీయాలకు ఆద్యుడు జగన్మోహన్ రెడ్డి. వాళ్ళ తాత రాజారెడ్డి పచ్చి రక్తం తాగే ఫ్యాక్షనిస్టు కాదా? అని సూటిగా ప్రశ్నించారు. లింగమయ్య హత్య వాళ్ల వ్యక్తిగత గొడవలు, వైసీపీ నాయకుల మధ్య ఆధిపత్యం పోరులో జరిగింది తప్ప, తెలుగుదేశం పార్టీకి దీనినీ అంటకట్టడం విచారకరం, విడ్డూరంగా ఉంది, జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో దాదాపు 5వేల హత్యలు చేయించి , రాష్ట్రంలో భయానకమైన వాతావరణాన్ని సృష్టించిన వ్యక్తి అని అన్నారు. పదివేల తప్పుడు కేసులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు, బిజెపి కార్యకర్తలు పైన నమోదు చేయించి వేధింపులు గురి చేసిన వ్యక్తి అన్నారు. పోలీసులను ఉద్దేశించి బట్టలూడిధీసి నిలబెడతాను! మీ ఒంటిపైన కాకి గుడ్డలు లేకుండా చేస్తాను! అని ఉత్తర ప్రగల్బాలు పలకడం విచిత్రంగా ఉంది. పోలీసులను ఉద్దేశించి చంద్రబాబు నాయుడుకు వాచ్మెన్ లాగా పనిచేస్తున్నారని మాట్లాడటం పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయటమే అవుతుంది. ఒకప్పుడు ఇదే పోలీసుల్ని తనకు కావలసిన విధంగా వాడుకొని, పోలీసు వ్యవస్థను భ్రష్టు పట్టించినటువంటి జగన్మోహన్ రెడ్డి, ఈరోజు పోలీసులు గురించి హేళనగా మాట్లాడటం విడ్డూరం. ప్రతి కేసుకు నేనే ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ అవుతాను, అని బెదిరిస్తున్నాడు. జగన్ ప్రతి కేసుకిత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కావచ్చేమో... కానీ బాబాయిని చంపిన కేసులో మాత్రం తాను ముద్దాయి అన్న విషయాన్ని మర్చిపోతున్నాడు... తాను ముఖ్యమంత్రి అవుతానని, మళ్లీ పోలీసుల్ని వేధిస్తానని, పగటి కలలు కంటున్నాడు జగన్,- తాను చేసిన హత్యా రాజకీయాల్ని ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరు అని టిడిపి నాయకులు విమర్శించారు. ఈ యొక్క ప్రెస్మీట్లో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ సప్తగిరి ప్రసాద్ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ అధ్యక్షుడు మేషక్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ సన్మానించిన చంద్రశేఖరపురం మండలం ఎస్సి సెల్ నాయకులు



కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 08

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బుచేపల్లి శివప్రసాదరెడ్డి దీవెనలతో కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ దీవెనలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ కటికల వెంకటరత్నం ను కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ని దృశ్యాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖరపురం మండలం ఎస్సి నాయకులు బక్క దేవధానం,భాగ్యరాజ్,జాన్సన్ సందీప్,బాలు,సర్పంచ్ చిలక నారాయణ రెడ్డి, పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## తుంబకుప్పం మాజీ ఎంపిటిసి దేవేంద్ర రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 8

చిత్తూరు జిల్లా పూతలపట్టు పూతలపట్టు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ మంగళవారం తుంబకుప్పం మాజీ ఎంపీటీసీదేవేందర్ రెడ్డి భౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియపరచి మీ కుటుంబానికి ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి,రాష్ట్ర వ్యవసాయ విభాగ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మంజునాథ్ లీలవతమ్మ, మాజీ సర్పంచ్ అరుణామల్ రెడ్డి,పారిశ్రామికవేత్త విద్యాసాగర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృపా సాగర్ రెడ్డి,జిల్లా సేవా అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి,నియోజవర్గ రైతు విభాగమ అధ్యక్షులు పాలాక్షి రెడ్డి,మునిరత్నం, బీసీ నాయకులు సెట్టేరి మార్కొండయ్య,ఎస్సి సెల్ అధ్యక్షులు మొగిలి గజేంద్ర, కిరణ్ ,సుధీర్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

## గ్రామపంచాయతీలలో పరిసరాల పరిశుభ్రత పాటించాలి ఎంపీడీవో నాగరాజు



పూతలపట్టు స్వర్ణసాగరం ఏప్రిల్ 8

కలెక్టర్ ఆదేశాల మేరకు పూతలపట్టు మండలంలోని 25 పంచాయతీ గ్రామాలలోని రోడ్డు పక్కన పేడదిబ్బలు చెత్త చెదరాలు తొలిగించడం. స్వచ్ఛందంగా తీసివేయలని అలాగే పరిశుభ్రంగా ఉంచాలని .ఎంపీడీఓ. నాగరాజ. పిఓపిఆర్డి శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శులు కోరారు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీల కార్యదర్శిల సమావేశం ఏర్పాటు చేసి గ్రామపంచాయతీలలో మురికి కాలువలు శుభ్రం చేయించుట రోడ్డు ప్రక్కన పేడ దిబ్బలు తొలగించుట పంచాయతీ పరిశుభ్రత పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ హయాంలోనే తండాల అభివృద్ధి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్

స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 08




కాంగ్రెస్ హయాంలోనే తండాలు అభివృద్ధి చెందాయని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్,అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్,రెండో రోజు కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ మండలం జోగ్య తండా, బొడ్రాయి తండా , పెరుమాండ్ల సంకిస గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులకు జాతీయ జెండాను అందించి రాజ్యాంగ పరిరక్షణ యాత్రను వారు ప్రారంభించారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసం శేఖర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి చేస్తున్న కుట్రలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రిజర్వేషన్లు అంతరించబోతున్నాయి అన్నారు. రాజ్యాంగాన్ని మార్చి కొత్త రాజ్యాంగాన్ని రూపొందించాలని బీజేపీ కుట్ర చేస్తుందని, భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్, నినాదంతో పెద్ద ఎత్తున ఉద్యమిద్దమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోగ్య తండా మాజీ సర్పంచ్ అంగోత్ సరోజ వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తేజవత్ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు గందు బాబు, శివరాం నాయక్, బానోత్ శ్రీను నాయక్, బుల్లెట్ వెంకట్,అబ్జల్,శంకర్ నాయక్, రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

## పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన జిల్లా టిడిపి అధికారి డాక్టర్ వెంకటప్రసాద్





పూతలపట్టు స్వర్ణసాగరం ఏప్రిల్ 8

ఈరోజు మంగళవారం ఉదయం డాక్టర్ వెంకట ప్రసాద్ గారు జిల్లా ఎయిడ్స్ టిబి అధికారి పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జరుగుచున్న ఆశా వర్కర్ల మీటింగ్ కు హాజరయ్యారు, సికిల్ సెల్ అనీమియా బ్లడ్ స్క్రీనింగ్ ను టార్గెట్స్ ను పూర్తి చేయాలని అదే విధంగా పిహెచ్ సీ రిజిస్టర్ లు చూశారు. తర్వాత "ప్రపంచ ఓరల్ హెల్త్ అవేర్నెస్ వీక్" ర్యాలీ లో అవగాహన సమావేశం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక ఎంబీబీఎస్, డాక్టర్. వెంకటేశ్వర రావు బిడియస్ డెంటిస్ట్ మరియు డాక్టర్. సంధ్య బిడియస్ డెంటిస్ట్, శ్రీనివాస్ మూర్తి, కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు, స్టాఫ్ నర్స్ లు ల్యాబ్ టెక్నీషియన్ పీహెచ్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరిలో నవోదయ స్కూలు ఏర్పాటుకు లోకేష్ ను కోరిన ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి



కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 08

వుండవల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో విద్యా శాఖా మంత్రి, నారా లోకేష్ ని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కలసి ఒంగోలు పాలమెంటు నియోజకవర్గ పరిధిలోని కనిగిరిలో నవోదయ స్కూలును ఏర్పాటు చేయవలసినదిగా కోరినారు. కనిగిరి ప్రాంతం బాగా వెనుకబడిన ప్రాంతమని, అధిక శాతం ప్రజలు వ్యవసాయం మరియు వ్యయసాయ కూలీ పనులపై అదారపడినందున కార్పోరేట్ స్కూళ్ళలో చదివించలేక ఇబ్బంది పడుచున్నారని, కనుక కనిగిరిలో నవోదయ స్కూలును ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవలసినదిగా కోరినారు.ఒంగోలులోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో మౌలిక వసతులులేక విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు చాలా ఇబ్బందిపడుచున్నారని, కనుక అన్ని వసతుల ఏర్పాటుకు నిధులు మంజూరుచేయవలసిన దిగా కోరినారు. దానికి మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే కేంద్రంతో సంప్రతించి కనిగిరిలో నవోదయ స్కూలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని మరియు ఒంగోలులోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయానికి కూడా నిధులు మంజూరు చేస్తానని తెలియజేశారు.

## ఎంపీ నిధులు 20 లక్షల రూపాయలుతో పూర్తయిన పనులకు ప్రారంభోత్సవం

### నేడు ప్రారంభించనున్న ఎంపీ, ఎమ్మెల్యే

ఐరాల ,ఏప్రిల్ 8 స్వర్ణ సాగరం

నేడు పలు అభివృద్ధి పూర్తయిన పనులకు ప్రారంభోత్సవం. ఐరాల మండలం గుండ్లపల్లి పంచాయతీలో ఎంపీ నిధులతో నిర్మించిన సిసి రోడ్లు అంగనవాడి కాంపౌండ్ వాల్, గొల్లపల్లి నుండి వెంకటాపురం రోడ్డు, పలు అభివృద్ధి పనులు పూర్తయిన సందర్భంగా ఎంపి దగ్గుమల్ల ప్రసాద్ రావు, పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం కార్యక్రమం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు గుండ్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి బేబీ తెలియజేశారు.

# "పూతలపట్టు మండల కేంద్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్తాం.."

### "అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పూతలపట్టు రూపరేఖలను మారుస్తా.."

### "అభివృద్ధి అంటే హామీలకు పరిమితం కాకుండా కార్యరూపంలో మార్చి ప్రజలకు అందిస్తా.."

### "పూతలపట్టు శాసనసభ్యులు డా..కలికిరి మురళీమోహన్.. "

పూతలపట్టు స్వర్ణసాగరం ఏప్రిల్ 8 అభివృద్ధి అంటే కేవలం హామీలకే పరిమితం కాకుండా, దాన్ని కార్యరూపంలో మార్చి ప్రజలకు అందించడంలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు ఎప్పుడూ ముందుంటారు. పూతలపట్టు మండల కేంద్రాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేయాలనే ధృఢ సంకల్పంతో ఉన్న ఆయన మంగళవారం ఉదయం చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గారితో కలిసి పూతలపట్టులో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా పూతలపట్టు మండల కేంద్రానికి చేరుకున్న "చిత్తూరు జిల్లా కలెక్టర్ శ్రీ సుమిత్ కుమార్ గారికి" మరియు "పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారికి" స్థానిక మండల నాయకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చెరువు కట్టపై 80 లక్షల వ్యయంతో జరుగుతున్న న్ఆర్ఈజీఎస్%% ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ప్రజల కోసం వాకింగ్ టాక్ చేసిన పనులను కలెక్టర్, అధికారులతో కలిసి పరిశీలించి చెరువులో ప్రజల సౌకర్యార్థం బోట్ సౌకర్యం కల్పించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం భీమానదిపై ఉన్న బ్రిడ్జ్ పరిస్థితి, వారపు సంతగేటులో సౌఖర్యాల నిర్వహణపై లోతుగా సమీక్షించారు. అనంతరం చెరువు కట్ట నుండి పెనుమూరు రహదారిని కలుపుతూ లింక్ రోడ్డు ఏర్పాటుపైన పరిశీలన చేశారు. పూతలపట్టులో డ్రైనేజీ సమస్యను ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం అధికారులతో కలిసి రంగంపేట క్రాస్ లోని స్మృతివనం ఏర్పాటు, సిరికల్చర్ ఆఫీస్ వద్ద నున్న నాలుగు ఎకరాల స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ స్థలంలో మినీ స్టేడియం ఏర్పాటు చేసేందుకు పరిశీలన జరిగింది. అనంతరం పి.కొత్తకోట రెవెన్యూ గ్రామంలో ఏపీఐఎస్సి కొరకు భూమిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు మాట్లాడుతూ.. పూతలపట్టు మండల కేంద్రంలో ఉన్న నివాసితులు తామ నివాసాల వద్ద డ్రైనేజీ గుంతలను స్వచ్ఛందంగాపూడ్చేయాలిని కోరారు. దీని వల్ల రోడ్డులో ప్రయాణికులు ఇబ్బందులు ఎదురవుతోందని తెలియజేశారు. అదేవిధంగా ఇలా నివాసాల వద్ద డ్రైనేజీ గుంతలు ఉండడం



ద్వారా దోమ బెడద ఎక్కువ అవుతుందని, తరచూ ప్రజలు అనారోగ్యంకు గురి అయ్యే అవకాశాలు అధికంగా ఉందన్నారు. ఇక పూతలపట్టు మండల కేంద్రంను గత 25 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకో లేదని, ఎన్నడూ లేనిపూతలపట్టును ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దుతామని చెప్పారు. అదేవిధంగా చెరువుకట్టపై వాకింగ్ ట్రాక్ ను చిహ్నంగా తీర్చిదిద్దుతామని, అభివృద్ధికి ప్రజలు తమ సహకారం అందించాలని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు కోరారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొరబాబు చౌదరి, తాహసిల్దార్ రమేష్ బాబు, మాజీ మండల అధ్యక్షులు చంద్రమౌళి, టిడిపి నాయకులు గుంటూరు మురళి నాయుడు, గొడుగుచింత దాము, నేతాజీ నాయుడు, భాస్కర్ రెడ్డి, హరిబాబు, ఏపీవోలు సంధ్యారాణి, ఇందు, జనసేన నాయకులు జయ ప్రకాష్ మరియు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం





## ఘనంగా వసంతోత్సవం కేరింతల నడుమ ఉట్టి ఉత్సవం

### అంగరంగ వైభవంగా సీతారాముల గ్రామోత్సవం

### ఉభయకర్తలుగా ఉప సర్పంచ్ దొమ్మరాజు వెంకటరమణ రాజు దంపతులు

### 450 మంది గ్రామస్తులకు అన్నదానం

స్వర్ణ సాగరం ఓజిలి ఏప్రిల్ 08 :

శ్రీరామనవమి వేడుకలలో భాగంగా మూడవరోజు మండల పరిధిలోని పెదపరియ రాచపాలెం గ్రామంలో శ్రీరాముని మందిరంలో సీతారాములకు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల కల్యాణ ఉత్సవానికి గ్రామానికి చెందిన దొమ్మరాజు దామోదర్ రాజు– శారద, పరందామరాజు– పరిమళ, శ్రీనివాసులు రాజు– రామ సుబ్బమ్మ, దొమ్మరాజు మోహన్ రాజు– సరస్వతి, దుమ్మరాజు ఓబుల్ రాజు –శ్యామల దంపతులు సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించి, పూజా సామాగ్రి, తీర్థ ప్రసాదాలను మేళ తాళాలు బాణాసంచా కాల్పుల నడుమ ఆలయానికి ఊరేగింపుగా తీసుకొని వచ్చారు. ఆలయ పండితులు ఉభయ కర్తల గోత్రనామాలపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం సీతారాములకు వసంతోత్సవం, గ్రామోత్సవములను గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ దొమ్మరాజు వెంకటరమణ రాజు, దశరథ రామరాజు, సుబ్రహ్మణ్యం రాజు, వెంకటేశ్వరరాజు, ఓబుల్ రాజు తదితరులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. సీతారాములను ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. సీతారాముల గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. వసంతోత్సవాల్లో భాగంగా యువకులు కేరింతల నడుమ ఉట్టి కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ఆలయ పండితులు ఉభయకర్తలకు పూజలు చేసి సీతారాముల కళ్యాణం ను వేడుకగా నిర్వహించారు. మధ్యాహ్నం ఉప సర్పంచ్ దొమ్మరాజు వెంకటరమణరాజు, ఉభయకర్తలు వ్యవహరించి 450 మంది గ్రామస్తులకు అన్నదానం నిర్వహించారు. రాత్రి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించాలి

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 8

కేంద్ర ప్రభుత్వం పెంచినగ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ టి పి గూడూరు మండలం కృష్ణారెడ్డి పాలెం సిపిఎం సహాయ శాఖ కార్యదర్శి ప్రభావతమ్మ దామవరపు ఏసుదాసు ల ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ లతో నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈపూరు లక్షయ్య మరియు మండల కమిటీ సభ్యుడు మారుబోయిన రాజా మాట్లాడుతూ...... కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలపై మరింత భారాలు మోపుతూ సిలిండర్ పై 50 రూపాయలు పెంచుతూ పెట్రోల్ డీజిల్ పై రెండు రూపాయలు ఫ్రెండ్స్ తో అర్ధరాత్రి నిర్ణయం తీసుకొని ఈరోజు నుంచి అమలు చేయడం జరిగింది అయితే పేద ప్రజలు కొనుగోలు శక్తి తగ్గిపోయి మరింత క్షీణించి పోతున్న రోజురోజుకీ ఈ విధంగా భారాలు మోపుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల్ని మరింత ఇబ్బందులకు పాలు కురిచ ేస్తున్నాయి వీటన్నిటికి వ్యతిరేకం గా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలను ఐక్యం చేసి ఆందోళన చేపడతామని టిపి గూడూరు మండలం కృష్ణారెడ్డి పాలెం సాయి శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మోచర్ల రాధయ్య కందిపాటి రమణమ్మ ఈదురు జానకి జానకి తన్నీరు శ్రావణి ఉండ్రాళ్ళ రమ ఇనమాల ఏసోబు కటకం శ్రీనివాసులు నెల్లూరు కాంతమ్మ ఇనమాల మేరమ్మ తూర రజిని ధామవరపు ప్రభావతి దామవరపు మర్రెన్న ముత్యాలమ్మ బల్లి శ్రీశాంత్ అత్యంజయరీ శకుంతల ఉండ్రాళ్ళ మల్లమ్మ తన్నీరు మణి తన్నీరు నెల్లూరు ముత్యాలమ్మ తదితరులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు



# జనసేన పార్టీ ఆధ్వర్యంలోపవన్ కళ్యాణ్ కుమారుని క్షేమం కోసం ఆలయంలో పూజలు

ముత్తుకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 8



సీఎం పవన్ కళ్యాణ్ గారి కుమారుడు మార్క్ శంకర్ కి సింగపూర్లో చదువుతున్న స్కూలు లో మంటలు రావడం ఆ మంటల కారణంగా బాబుకి గాయాలు ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడం జరిగింది.లిమార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని మంగళవారం సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముత్తుకూరు సెంటర్ శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు పూజా కార్యక్రమాలు నిర్వహించిన సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు. లిమా అధినేత జనసేన ని పవన్ కళ్యాణ్ మరియు వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా ఆయురారోగ్యాలతో ఉండాలని వారికి ఎటువంటి కీడు కూడా జరగకుండా ఆ వీరాంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా మన్నారుఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, వెంకటాచలం మండలం కార్యదర్శి సందూరి శ్రీహరి, బోలా అశోక్, చిన్న ,రహమాన్, శీను, తదితరులు పాల్గొన్నారు.

# "అక్కంపేట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో వైభవంగా గరుడ ధాత్రి"

### ఉభయకర్తలుగా విశ్రాంత రెవెన్యూ అధికారి

### కురుచర్లపాటి వెంకటేశ్వర్లు నాగలక్ష్మి దంపతులు

మనుబోలు స్వర్ణ సాగరం ఏప్రిల్ 8



శ్రీరామనవమి వేడుకలలో భాగంగా మండలంలోని అక్కంపేట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో గరుడ ధాత్రిఅలంకారం ద్వారా ఉభయకర్తలు విశ్రాంత రెవిన్యూ అధికారి కురుచర్లపాటి వెంకటేశ్వర్లు నాగలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కుటుంబీకులు అనాదిగా తమ తాతల తండ్రుల నుంచి సాంప్రదాయబద్ధంగా ఉభయ కర్తలుగా శ్రీరామనవమి వేడుకలలో పాల్గొనడం జరుగుతుంది. అర్చక స్వాములు వచ్చిన భక్తులకు గరుడ ధాత్రి ప్రాధాన్యత విశేషాలను వివరించారు. తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రావు దంపతులుమాట్లాడుతూ శ్రీరాముని దయాకటాక్షాలతో అందరం సుఖశాంతులతో నిండుగా ఉండాలని దైవాన్ని వేడుకున్నారుఈ కార్యక్రమంలో రాయసం సుబ్బారావుకురుచర్లపాటి వెంకట వీర రాఘవయ్య భువనేశ్వరి దంపతులు చిన్నారి శ్రీకర్ గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వేసవిలో నీటి ఎద్దడి తల్లెత్తుకుండా ప్రత్యేక ప్రణాళిక

### కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 08



వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి పట్టణ ప్రజలకు సమృద్ధిగా నీటిని అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.మంగళవారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ అధికారులు, సచివాలయ ఎమినిటీస్ సెక్రటరీ తో కలిసి నీటి ఎద్దడిపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో నీటి సరఫరా కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులుకు సూచించారు.వార్డుల్లో ఎప్పటికప్పుడు పైప్‌లైన్లు, బోర్లను పరిశీలించి లీకేజీలు ఉంటే వెంటనే బాగు చేయాలని అధికారులకు ఆదేసించారు.కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారముతో మున్సిపాలిటీ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసఫ్ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈలు కోటేశ్వరరావు మాధవరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు

### కార్యక్రమంలో అభిమానులు

కాణిపాకం ,ఏప్రిల్ 8 స్వర్ణ సాగరం



ఐ కాన్ స్టార్ అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు. మంగళవారం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి అభిషేక కార్యక్రమం నిర్వహించి, కాణిపాకం బస్టాండ్ వద్ద అల్లు అర్జున్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మధ్యాహ్నం పండ్లు, బ్రెడ్డు ,సుమారు 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం మూడు రోడ్ల కూడలి ఆటో స్టాండ్ వద్ద భారీ కేక్ కట్ చేసి అభిమానులకు కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు పిల్లలకు పెద్దలకు, కేకును చాక్లెట్లను, బిస్కెట్స్ పంచి పెట్టారు. అభిమానులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గౌతమ్, శరవణ ,మహేష్ ,మధు, బాలు ఆర్సి, సల్మాన్ మనోజ్ హర్ష హేమంత్ జగన్ దిలీప్ యువరాజ్ జిత్తు భరత్ మరియు కాణిపాకం మెగా అభిమానులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పట్టించుకోని రెవెన్యూ అధికారుల ఆదేశాలు



### బట్లకనుపూరు లో యధేచ్ఛగా ప్రభుత్వ భూములు ఆక్రమణ

స్వర్ణ సాగరం ఓజిలి ఏప్రిల్ 08: ఓజిలి :

ప్రభుత్వ భూములు యధేచ్ఛగా ఆక్రమణలకు గురౌతున్నాయి. రెవెన్యూ శాఖ అధికారుల ఆదేశాలు లెక్కచేయకుండా కొంతమంది ప్రభుత్వ భూములను ఆక్రమించి సాగుకు ప్రయత్నిస్తున్నారు. మండల పరిధిలోని బట్లకనూపూరు గ్రామంలోని సరే నెంబర్ 103 లో సుమారు 160 ఎకరాల అటవీ పోరంబోకు భూములు ఉన్నాయి అందులో కొంతమంది అటవీ పోరంబోకు భూములకు ప్రవేశించి 5 ఎకరాల వరకు చదును చేయడంతో కొంతమంది స్థానికులు రెవెన్యూ కార్యాలయానికి సమాచారం తెలియజేశారు. ఈ క్రమంలో తహసీల్దారు పద్మావతి స్పందించి ఆర్ఐ విజయ్ కుమార్, వీఆర్వో డిల్లేయ్య ఆక్రములకు గురైన భూముల వద్దకు వెళ్లి ప్రభుత్వ భూములకు ప్రవేశించకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయగా, మరోసారి భూ ఆక్రమణదారులు మంగళవారం రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులో తొలగించి భూములకు ప్రవేశించడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి అటవీ పోరంబోకు భూముల్లో ప్రవేశించకుండా రెవెన్యూ శాఖ నిఘ ఏర్పాటు చేశామని రెవెన్యూ శాఖ అధికారులు తెలియజేశారు.

# బాల్యం నుంచి పిల్లలకు దైవభక్తి నైతిక విలువలు అవసరం



### ఇస్కాన్ స్వామి రాజశేఖర్ దాస్

నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 8

పిల్లలకు బాల్యంనుంచే దైవభక్తి నైతిక విలువలు పెంపొందించేందుకు భగవద్గీత రామాయణం మహాభారతం ఇతర ఇతిహాసాలు నేర్పించాలని ఇస్కాన్ స్వామిరాజశేఖర్ దాస్ అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ ప్రపంచంలోనే భారతదేశానికి గౌరవం ప్రాధాన్యత కలదని. ఎన్నో దేశాలు ఇప్పుడు మన దేశ సంస్కృతిని అవలంబిస్తున్నారని. అన్నారు. ఆరు సంవత్సరాల ధ్రువ కుమార్ రాజ్ భగవద్గీత శ్లోకాలు రామాయణ గీతాలు త్యాగరాయ కృతులు ఆలపించడం అభినంద నీయమన్నారు. తల్లిదండ్రులు చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా ద్ ధ్రువ కుమార్ ను ఆయన ఘనంగా సత్కరించారు..

# గణనాధుని సేవలో దక్షిణ మధ్య రైల్వే ఐజి ఆరోమ సింగ్ ఠాగూర్



కాణిపాకం ,ఏప్రిల్ 8 స్వర్ణసాగరం

గణనాధుని సేవలో దక్షిణ మధ్య రైల్వే ఐజి ఆరోమాసింగ్ ఠాగూర్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి నీ దర్శించుకున్న దక్షిణ మధ్య రైల్వే ఐ.జి అరోమాసింగ్ ఠాగూర్ , ఐ .ఆర్.పి. ఎఫ్ .ఎస్ స్వామి వారిని దర్శించుకున్నారు, ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ ఐ. ఆర్. పి. ఎఫ్. ఎస్, గుంతకల్ డీఎస్సీ , సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, కాణిపాకం ఎస్.ఐ ధరణిధర తదితరులు ఉన్నారు.

# వంట గ్యాస్ భారం పేదలపై వేయొద్దు ఉచిత గ్యాస్ ఇవ్వండి బాబు

### సిపిఎం పార్టీ రేణిగుంట తారకరామనగర్ శాఖ నిరసన ధర్నా



స్వర్ణసాగరం, రేణిగుంట

కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడుసార్లు అధికారంలోకి వచ్చిన కూడా నిత్యవసర సరుకుల ధరలు నియంత్రించకపోగా ఒక్కసారిగా వంట గ్యాస్ ధర 50 రూపాయలు పెంచి మహిళల కంటిలో కన్నీరు కార్చే విధంగా భారాలు వేస్తుంటే చంద్రబాబు ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం మూడు సిలిండర్లు ఉచిత గ్యాస్ పథకం అమలు చేయకపోవడంతో మహిళలు కట్టెల పొయ్యి కి పరిమితం చేస్తారా అని తెలుగుదేశం కూటమి ప్రభుత్వాన్ని సిపిఎం పార్టీ మహిళా నాయకురాలు సత్యశ్రీ, దీప ప్రశ్నించారు. వంట గ్యాస్ పై 50రూ. పెంపు, పెట్రోల్–డీజిల్ పైన 2 రూ. చొప్పున పెంచడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ రేణిగుంట తారకరామనగర్ శాఖ పరిధిలో మంగళవారం మధ్యాహ్నం 1 గంటకు నిరసన ధర్నా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు హరినాథ్, రాజశేఖర్, శివానందం, సెల్వరాజ్, ప్రశాంత్,హేమంత్, ప్రభావతి పాల్గొన్నారు.

# పాపిరెడ్డిపల్లి లో పాల్గొన్న మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప

మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 8



ఇటీవల రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామంలో వైయస్ ఆర్ సీపీ నాయకులు కురుబ లింగమయ్య దారుణ హత్యకు గురై మరణించిన విషయం తెలిసిందే లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఒక భరోసా ఇవ్వడానికి ఈ రోజు మద్యాహ్నం 12 గంటలకు రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామానికి జన హృదయ నేత జగనన్న వచ్చి లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని ధైర్యంగా ఉండాలని భరోసా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో పట్టణం లోని వైస్సార్ విగ్రహనికి పూలమాలలు వేసి దాదాపు 63 వాహనాలలో మడకశిర నుండి బయలుదేరి వెళ్లడం జరిగినది.

# బిజినెస్

# దిగి వస్తున్న బంగారం ధరలు?

అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. పసిడి ప్రియులకు అదిరి పోయే శుభవార్త. భారత బులియన్ మార్కెట్‌లో గత ఐదారు రోజులుగా పసిడి ధరలు దిగి వస్తున్నాయి. ఇది వరకు భారీగా పెరిగిన బంగారం ధరలు.. ఇప్పుడు క్రమంగా నేల చూపులు చూస్తున్నాయి. మంగళవారం (ఏప్రిల్ 8న) ధరలకు బ్రేకులు పడ్డాయి. ప్రస్తుతం దేశీయంగా తులం బంగారం ధర రూ.90,370 వద్ద ఉంది అయితే బంగారం ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద కొనసాగుతోంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,520 వద్ద కొనసాగుతోంది. హైదరాబాద్‌లో చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద కొనసాగుతోంది. విజయవాడలో చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద ఉంది.బెంగళూరులో చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద కొనసాగుతోంది. కోల్‌కతాలో చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద కొనసాగుతోంది. బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థలు హాల్ మార్కులను ఇస్తాయి. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875 అని, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. చాలా వరకు బంగారం 22 క్యారెట్లలో అమ్ముడవుతుండగా, కొంతమంది 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తారు. క్యారెట్ 24 మించకూడదు. అలాగే క్యారెట్ ఎంత ఎక్కువగా ఉంటే బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది.



## రూపాయికి టారిఫ్‌ల సెగ



అమెరికా టారీఫ్ యుద్ధ అనిశ్చితులకు తోడు దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ పెరగడంతో రూపాయి విలువ భారీగా పతనమయ్యింది. స్టాక్ మార్కెట్ల వరుస పతనం.. ఎఫ్‌ఐఐలు తరలిపోవడంతో రోజు రోజుకు ఒత్తిడిని ఎదుర్కొం టుంది. ఈ నేపథ్యంలోనే డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 38 పైసలు క్షీణించి 85.82కు దిగజారింది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజీలో డాలర్‌తో రూపాయి విలువ 85.79 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 85.57-85.90 మధ్య కదలాడింది. ముడి చమురు బ్యారెల్ ధర 3.03 శాతం తగ్గి 63.59 వద్ద ముగిసింది. శుక్రవారం సెషన్‌లో రూ.3,483.98 కోట్ల ఎఫ్‌ఐఐలు తరలిపోయాయి. భారత్‌కు ట్రంప్ ప్రభుత్వం వ్యూహాత్మక భాగస్వామి అని గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వ వర్గాలకు ట్రంప్ టారీఫ్‌ల చర్యలతో రూపాయి పతనం, మార్కెట్ల క్షీణతతోనైనా మేలుకొలుపు కావాలని నిపుణులు సూచిస్తున్నారు. రూపాయి పతనంతో దిగుమతి, దిగుమతి ఆధారిత ఉత్పత్తులు భారం కానున్నాయి. బంగారం ధర మరింత పెరగనుంది. అదే విధంగా ప్రభుత్వ విదేశీ అప్పు చెల్లింపులు భారంగా మారనున్నాయి. ఈ పరిణామాలు అంతిమంగా దేశ ఆర్థిక వ్యవస్థను మందగమనంలోకి నెట్టనున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## భారీ లాభాలతో దూసుకుపోతున్న స్టాక్ మార్కెట్లు!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల ప్రకటన తర్వాత వరుసగా మూడు రోజులుగా క్షీణతను చూస్తున్న ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు ఇప్పుడు కోలుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ఏప్రిల్ 8న భారత స్టాక్ మార్కెట్లు భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ 1200 పాయింట్ల లాభంతో ట్రేడైంది. అదే సమయంలో నిఫ్టీ కూడా 400 పాయింట్లు పెరిగింది. బ్యాంక్ నిఫ్టీ కూడా దాదాపు 800 పాయింట్లు పుంజుకుంది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 కూడా 1000 పాయింట్లకు పైగా లాభపడింది. ఈ క్రమంలో మార్కెట్లో ఎక్కడ చూసినా కొనుగోళ్లు కనిపిస్తున్నాయి. నిఫ్టీలోని యాభై స్టాక్స్ అన్నీ గ్రీన్ మార్క్‌లో ప్రారంభమై దూసుకెళు_న్నాయి. దీంతో అనేక మంది మదుపర్లు లాభపడుతున్నారు. డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు మొత్తం ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయి. నిన్న, భారత మార్కెట్ ప్రారంభమైన వెంటనే అది 3000 పాయింట్లు పడిపోయింది. 2024 ఎన్నికల తర్వాత ఒకే రోజులో ఇది అతిపెద్ద తగ్గుదల. నిన్న ఒక్కరోజు కేవలం 5 నిమిషాల్లోనే రూ.19 లక్షల కోట్ల నష్టాన్ని చూవి చూశారు ఇన్వెస్టర్లు. కానీ నేడు స్టాక్ మార్కెట్ తన గమనాన్ని మార్చుకుంది.

# మా కార్లపైనా సుంకాలు తగ్గించండి

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందం కింద భారత్‌లోకి దిగుమతి అవుతున్న కార్లపై జీరో సుంకాలు ప్రక టించాలని యూరోపియన్ యూనియన్ (ఈయూ) కోరుతోం ది. అయితే ఆ చర్చలకు ఒక ముగింపు ఇచ్చే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం సైతం తన ప్రతిపాదనలను మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు సంసిద్ధత ప్రకటిస్తోంది. ప్రస్తుతం యూరప్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న కార్లపై 100 శాతం సుంకం విధిస్తుండగా దాన్ని దశలవారీగా 10 శాతానికి తగ్గించేందుకు ప్రభు త్వం సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. దేశీయ పరిశ్రమను రక్షించడం కోసం దిగుమతి కార్లపై సుంకాన్ని కనీసం 30 శాతంగా కొనసాగించాలని ఒకపక్క పరిశ్రమ వర్గాలు కోరుతుండగా ప్రభుత్వం అందుకు భిన్నమైన వైఖరిపై సమాలోచనలు జరుపుతుండటం గమనార్హం. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం దిగుమతి సుంకాలు తగ్గించాలని ఒత్తిడి పెంచుతున్న సమయంలోనే ఈయూ నుంచి కూడా అదే తరహా ప్రతిపాదన రావటం గమనార్హం. ఎవరి మాట నెగ్గేను: ఈయూ ప్రతిపాదనలకు ప్రభుత్వం తలొగ్గినట్టయితే అది ఫోక్స్‌వ్యాగన్, మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ వంటి కంపెనీలతో పాటు ఈ ఏడాది దేశంలో విద్యుత్ కార్ల (ఈవీ) విక్రయాలు ప్రారంభించాలన్న ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లాకు కూడా ఒక ఘన విజయమే అవుతుంది. ఈయూ డి మాండ్లను గత వారం ఆటోమొబైల్ పరిశ్రమ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వం తెలియచేసింది. అయి తే ఈ తాజా పరిస్థితులపై వ్యాఖ్యానించేందుకు వాణిజ్య మం త్రిత్వ శాఖ ప్రతినిధులు గాని, సియామ్ ప్రతినిధులు గాని నిరాకరించారు. మరోవైపు ఈవీలపై దిగుమతి సుంకాలు తగ్గించవద్దని టాటా మోటార్స్, మహీంద్రా.. ప్రభుత్వంతో లాబీయింగ్ చేస్తున్నాయి.

# స్పోర్ట్స్

## 39 బంతుల్లోనే మెరుపు శతకం
## పంజాబ్‌దే విజయం
## చెన్నైకి వరుసగా నాలుగో ఓటమి

**చండీగఢ్:** యువ ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య (42 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్సర్లతో 103) మెరుపు శతకంతో విరుచుకుపడిన వేళ.. పంజాబ్ కింగ్స్ అదరగొట్టింది. ఇక సీజన్‌లో తొలిసారి చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటింగ్‌లో ఆకట్టుకున్నా.. ఫినిషింగ్‌లో దూకుడు కనబర్చలేకపోయింది. దీంతో మంగళవారం జరిగిన ఈ మ్యాచ్‌లో 18 రన్స్ తేడాతో పంజాబ్ నెగ్గింది. ముందుగా పంజాబ్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 219 పరుగులు చేసింది. టాప్-6లో ఐదుగురు బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే నిరాశపర్చినా.. ప్రియాన్ష్ ఒంటిచేత్తో జట్టు ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. అతడికి శశాంక్ (52 నాటౌట్) తోడ్పడగా, ఆఖర్లో జాన్సెన్ (34 నాటౌట్) రాణించాడు. ఛేదనలో చెన్నై 20 ఓవర్లలో 5 వికెట్లకు 201 పరుగులు చేసి ఓడింది. ఓపెనర్లు కాన్వే (69 రిటైర్డ్ అవుట్), రచిన్ (36) మెరుపు ఆరంభంతో తొలి వికెట్‌కు 61 రన్స్ అందించారు. అయితే మధ్య ఓవర్లలో తడబాటుతో చేయాల్సిన రన్‌రేట్ పెరిగింది. శివమ్ దూబె (42) భారీ షాట్లతో ఆకట్టుకున్నా అతను కీలక సమయంలో వెనుదిరగడం దెబ్బతీసింది. డెత్ ఓవర్లలో పంజాబ్ బౌలర్లు సులువుగా పరుగులివ్వలేదు. దీంతో చివరి ఓవర్‌లో 28 రన్స్ కావాల్సిన వేళ ధోనీ (27) వెనుదిరగగా, జట్టు 9 పరుగులే చేయగలిగింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ప్రియాన్ష్ నిలిచాడు.

**ఆర్య అదిరేలా..:** టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ ఇన్నింగ్స్‌లో ఓవైపు వికెట్లు పతనమవుతున్నా..మరో వైపు ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య విధ్వంసం కొనసాగింది. తొలి ఎనిమిది ఓవర్లలోనే ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ (0), శ్రేయాస్ (9), స్టొయినిస్ (4), నేహల్ (9), మ్యాక్స్‌వెల్ (1) ఇలా అంతా సింగిల్ డిజిట్‌కే వెనుదిరిగినా.. ఏమాత్రం ఒత్తిడికి లోనుకాని ఆర్య బాదుడు మాత్రం ఆపలేదు. బౌలర్ ఎవరైనా చితక్కొడుతూ మైదానం నలువైపులా బౌండరీల వరద పారించాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే సిక్సర్ బాదిన తను రెండో బంతికే ఇచ్చిన రిటర్న్ క్యాచ్‌ను ఖలీల్ వదిలేశాడు. దీనికి సీఎస్‌కే భారీ మూల్యమే చెల్లించుకుంది. ఆ తర్వాత తన జోరుకు పవర్‌ప్లేలో స్కోరు 75/3కి చేరగా, అటు 19 బంతుల్లోనే ఆర్య ఫిఫ్టీని కూడా పూర్తి చేసుకున్నాడు. ఈ దశలో శశాంక్ నుంచి అతడికి సహకారం అందింది. 13వ ఓవర్‌లో ఆర్య 6,6,6,4తో 23 రన్స్ రాబట్టగా.. 39 బంతుల్లోనే తొలి సెంచరీని పూర్తి చేశాడు. లీగ్‌లో ఇది నాలుగో ఫాస్టెస్ట్ సెంచరీ కావడం విశేషం. అయితే తర్వాతి ఓవర్‌లోనే అతడిని స్పిన్నర్ నూర్ అవుట్ చేయడంతో ఆరో వికెట్‌కు 71 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక చివరి ఐదు ఓవర్లలో శశాంక్, జాన్సెన్ చెలరేగి 55 పరుగులు అందించడంతో పంజాబ్ 200o స్కోరును అవలీలగా సాధించింది.

**స్కోరుబోర్డు**

**పంజాబ్:** ప్రియాన్ష్ ఆర్య (సి) శంకర్ (బి) నూర్ 103, ప్రభ్‌సిమ్రన్ (బి) ముకేశ్ 0, శ్రేయాస్ (బి) ఖలీల్ 9, స్టొయినిస్ (సి) కాన్వే (బి) ఖలీల్ 4, నేహల్ (సి) ధోనీ (బి) అశ్విన్ 9, మ్యాక్స్‌వెల్ (సి అండ్ బి) అశ్విన్ 1, శశాంక్ (నాటౌట్) 52, జాన్సెన్ (నాటౌట్) 34, ఎక్స్‌ట్రాలు: 7బీ మొత్తం: 20 ఓవర్లలో 219/6బీ వికెట్ల

**చెన్నై:** రచిన్ (స్టంప్డ్) ప్రభ్‌సిమ్రన్ (బి) మ్యాక్స్‌వెల్ 36, కాన్వే (రిటైర్డ్ అవుట్) 69, రుతురాజ్ (సి) శశాంక్ (బి) ఫెర్గూసన్ 1, దూబే (బి) ఫెర్గూసన్ 42, ధోనీ (సి) చాహల్ (బి) యశ్ 27, జడేజా (నాటౌట్) 9, విజయ్ శంకర్ (నాటౌట్) 2, ఎక్స్‌ట్రాలు: 15బీ మొత్తం: 20 ఓవర్లలో 201/5బీ వికెట్ల




## పాయింట్ల పట్టిక

| జట్టు | ఆ | గె | ఓ | ఫ.తే | పా | నె.రరే |
|---|---|---|---|---|---|---|
| ఢిల్లీ | 3 | 3 | 0 | 0 | 6 | 1.257 |
| గుజరాత్ | 4 | 3 | 1 | 0 | 6 | 1.031 |
| బెంగళూరు | 4 | 3 | 1 | 0 | 6 | 1.015 |
| పంజాబ్ | 4 | 3 | 1 | 0 | 6 | 0.289 |
| లఖ్‌నవూ | 5 | 3 | 2 | 0 | 6 | 0.078 |
| కోల్‌కతా | 5 | 2 | 3 | 0 | 4 | -0.056 |
| రాజస్థాన్ | 4 | 2 | 2 | 0 | 4 | -0.185 |
| ముంబై | 5 | 1 | 4 | 0 | 2 | -0.010 |
| చెన్నై | 5 | 1 | 4 | 0 | 2 | -0.889 |
| హైదరాబాద్ | 5 | 1 | 4 | 0 | 2 | -1.629 |

గమనిక: ఆ: ఆడినవిబీ గె: గెల్చినవిబీ ఓ: ఓడినవిబీ ఫ.తే: ఫలితం తేలనివిబీ పా: పాయింట్లుబీ నె.రరే: నెట్ రన్‌రేట్

## కోహ్లీ, పటీధర్ అదరహో..



ఐపిఎల్ సీజన్-18లో భాగంగా వాంఖడే స్టేడియం సోమవారం జరిగిన లీగ్ మ్యాచ్ హెూరా హెూరీగా సాగింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబ యి ఇండియన్స్ జట్ల మధ్య చివరి బంతి వరకు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో బెంగళూరు జట్టు 12 పరుగుల తేడాతో గెలిచింది. బెంగళూరు నిర్దేశించిన 222 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబయి జట్టు చివరి బంతి వరకు పోరాడి 209 పరుగులకే పరిమితమైంది. ఆఖరి 6 బంతుల్లో విజయానికి 19పరుగులు చేయాల్సిన ముంబయి జట్టును కృనాల్ పాండ్యా అద్భుత బౌలింగ్‌తో కట్టడి చేశాడు. ఆ ఓవర్లో మూడు వికెట్లు పడగొట్టి ముంబయి గెలుపును బెంగళూరుకు ఖాయం చేశాడు. దీంతో ఈ సీజన్‌లో ముంబయి జట్టు ఐదు మ్యాచుల్లో నాల్గో ఓటమిని చవిచూడగా.. బెంగళూరు జట్టు మూడో గెలుపుతో పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. అంతకుముందు బ్యాటర్లు చెలరేగారు. విరాట్ కోహ్లీ (67), కెప్టెన్ రజత్ పటిదార్ (64) అర్ధసెంచరీలతో రాణించారు. వీరిద్దరూ ముంబయి బౌలర్లను ఉతికి ఆరేశారు. బుమ్రా రీ ఎంట్రీతో ముంబయి బౌలింగ్ గాడిలో పడుతుందని భావించినా ప్రయోజనం లేకపోయింది. దీంతో బెంగళూరు జట్టు నిర్ణీత 20ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 221 పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. పిచ్ నుంచి బ్యాటర్లకు సహకారం లభించకపోవడంతో ముంబయి బౌలర్లపై బెంగళూరు బ్యాటర్లు విరుచుకుపడ్డారు. టాస్ గెలిచిన ముంబయి కెప్టెన్ హార్దిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో ఆర్సిబి బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ తొలి ఓవర్లోనే బౌల్ట్ బౌలింగ్‌లో అవుటై వెనుదిరిగాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు దిగిన దేవదత్ పడిక్కల్(37) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. దీపక్ చాహర్ బౌలింగ్‌లో 4 కొట్టిన విరాట్.. ఆపై బౌల్ట్ బౌలింగ్‌లోనూ రెండుసార్లు బంతిని బౌండరీకి పంపాడు. విల్ జాక్స్ వేసిన 5వ ఓవర్లో కోహ్లీ ఫోర్ కొట్టగా ఆర్సీబీ స్కోర్ 50కి చేరింది. దీపక్ చాహర్ వేసిన 6వ ఓవర్లో పడిక్కల్ వరుసగా 6, 6, 4 బదడంతో 20 పరుగులు వచ్చాయి. దాంతో, ఆర్సీబీ పవర్ ప్లేలో వికెట్ నష్టానికి 73 పరుగులు చేసింది. జోరు మీదున్న పడిక్కల్‌ను విఘ్నేష్ పుత్తుర్ అవుట్ చేశాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ రజత్ పటిదార్ కూడా తన ట్రేడ్ మార్క్ షాట్లతో అలరించాడు. కోహ్లీని, లివింగ్‌స్టోన్‌ను వెంట వెంటనే అవుట్ చేసిన హార్దిక్ పాండ్యా బెంగళూరు జోరుకు బ్రేకులు వేశాడు. వికెట్లు పడినా పటిదార్ మాత్రం వేగం తగ్గించలేదు. మరోవైపు జితేష్ (40నాటౌట్) కూడా చివర్లో మెరుపులు మెరిపించాడు. దీంతో ఆర్సిబి నిర్ణీత 20ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 221 పరుగులు చేసింది. ముంబయి బౌలర్లలో హార్దిక్ పాండ్యా, బౌల్ట్ రెండేసి వికెట్లు పడగొట్టారు. విఘ్నేష్ పుత్తుర్ ఒక్కో వికెట్ పడగొట్టాడు. జస్ప్రీత్ బుమ్రా తప్ప మిగిలిన బౌలర్లందరూ ఓవర్‌కు 10కి పైగానే పరుగులు సమర్పించుకున్నారు.

## చరిత్ర సృష్టించిన కోహ్లి

టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లి అరుదైన ఘనత సాధించాడు. టీ20ల్లో 13,000 పరుగుల మైలు రాయిని అందుకున్న తొలి భారత ప్లేయర్‌గా రికార్డులెక్కాడు. ఐపీఎల్-2025లో వాంఖడే వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో 17 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద విరాట్ ఈ ఫీట్‌ను అందుకున్నాడు. 386 ఇన్నింగ్స్‌లలో కోహ్లి ఈ రేర్ ఫీట్‌ను నమోదు చేశాడు. ఓవరాల్‌గా ఐదో క్రికెటర్‌గా విరాట్ నిలిచాడు. ఈ అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో కోహ్లి కంటే ముందు క్రిస్ గేల్ (455 ఇన్నింగ్స్‌ల్లో 14562 పరుగులు), అలెక్స్ హేల్స్ (490 ఇన్నింగ్స్‌ల్లో 13610), షోయబ్ మాలిక్ (514 ఇన్నింగ్స్‌ల్లో 13557), కీరన్ పోలార్డ్ (617 ఇన్నింగ్స్‌ల్లో 13537) ఉన్నారు. అయితే ఇన్నింగ్స్‌ల పరంగా ఈ ఫీట్ సాధించిన రెండో క్రికెటర్ మాత్రం కోహ్లినే కావడం గమనార్హం. కాగా ఐపీఎల్-2025లో విరాట్ తన సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఈ మ్యాచ్‌లో కూడా కోహ్లి హాఫ్ సెంచరీ సాధించాడు. 60 పరుగులతో కోహ్లి తన బ్యాటింగ్‌ను కొనసాగిస్తున్నాడు. అంతకుముందు కేకేఆర్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో కూడా విరాట్(59) హాఫ్ సెంచరీతో రాణించాడు.





## విజువల్స్, మ్యూజిక్ సూపర్.. ట్రైలర్ చూశారా?

తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ సినిమా 'ఓదెల 2'. ఇ?ప్పటికే టీజర్ తో మంచి బజ్ సొంతం చేసుకుంది. ప్రస్తుతం ప్రమోషన్స్ జోరుగా చేస్తున్నారు. ఏప్రిల్ 17న మూవీ థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ట్రైలర్ బట్టి చూస్తే.. ఓదెల అనే ఊరిలో ప్రేతాత్మల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతుంటారు. దీంతో ఎక్కడో కాశీలో ఉన్న శివశక్తి (తమన్నా) ఈ ఊరికి వస్తుంది. తర్వాత దెయ్యాల ఆట ఎలా కట్టించింది అనేదే మిగతా స్టోరీలా అనిపిస్తుంది. తమన్నా తప్పితే పెద్దగా పేరున్న నటీనటులు ఎవరూ లేనప్పటికీ విజువల్స్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. ప్రస్తుతం డివోషనల్ మూవీస్ ట్రెండ్ నడుస్తుంది. చూస్తుంటే ఓదెల 2.. బాక్సాఫీస్ దగ్గర క్లిక్ అయ్యేలా కనిపిస్తుంది. అశోక్ తేజ దర్శకుడు కాదా.. సంపత్ నంది మిగతా విషయాలన్నీ చూసుకున్నారు.

## బ్లాక్ డ్రెస్సులో అందాలతో కళ్లు చెదరగొడుతున్న షాలిని పాండే



## అఖిల్ బర్త్‌డే స్పెషల్.. 'లెనిన్' టైటిల్ గ్లింప్స్ రిలీజ్

కెరీర్‌లో ఒక్క బ్లాక్‌బస్టర్ హిట్ అయిన కొట్టాలని తెగ ఎదురుచూస్తున్నాడు యువ హీరో అక్కినేని అఖిల్. గత చిత్రం 'ఏజెంట్' ఆశించిన స్థాయిలో సక్సెస్‌కాకపోవడంతో తదుపరి సినిమాల విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నారు అఖిల్. ఈ క్రమంలోనే కొత్త దర్శకుడితో సినిమా చేస్తున్నాడు. అఖిల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం లెనిన్ ఈ సినిమాకు మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తుండగా.. అఖిల్ స్వీయ నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్‌తో పాటు సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌లపై అక్కినేని నాగార్జున, నాగ వంశీ సంయుక్తంగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. నేడు అఖిల్ బర్త్‌డే సందర్భంగా మూవీ నుంచి టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు మేకర్స్. గతాన్ని తరమటానికి పోతా.. మా నాయిన నాకో మాట సెప్పినాడు. పుట్టేటప్పుడు ఊపిరి ఉంటాదిరా పేరు ఉండదు. అట్నే పోయేటప్పుడు ఊపిరి ఉండదు పేరు మాత్రమే ఉంటాది. ఈ పేరు ఎట్లా నిలబడాలి అంటే అంటూ పవర్‌ఫుల్‌గా సాగింది ఈ గ్లింప్స్. ఈ వీడియో చూస్తుంటే.. రూరల్ లవ్ డ్రామాగా ఈ సినిమా రాబోతుంది. శ్రీలీల ఇందులో కథానాయికగా నటిస్తుండగా.. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నాడు.






## నా మొదటి పారితోషికం రూ.6 వేలే..

### ఆ సినిమాల్లో చెప్పకుండా తీసేశారు

మెజారిటీ హీరోయిన్లు వరుస సినిమాలతో దూకుడు పెంచుతుంటే ప్రియాంక జవాల్కర్ మాత్రం నెమ్మదిగా అడుగులు వేస్తోంది. ఈ బ్యూటీ ఇటీవలే వచ్చిన మ్యాడ్ స్క్వేర్‌లో నటించి అలరించింది. తాజాగా ఈ తెలుగమ్మాయి ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చింది. ప్రియాంక జవాల్కర్ మాట్లాడుతూ.. నేను మొదటగా టాక్సీవాలా సినిమాకు సంతకం చేశాను. ఈ సినిమా కోసం యాక్టింగ్ క్లాసులు తీసుకుంటున్న సమయంలో కల వరం ఆయె చిత్రయూనిట్ నన్ను సంప్రదించారు. వారు అప్పటికే ఓ హీరోయిన్‌తో షూటింగ్ చేశారట.. కానీ అది నచ్చకపోవడంతో నన్ను సంప్రదించారు. సరే అని చేశాను. అయితే అప్పుడు నాకు రెమ్యునరేషన్ ఇవ్వడానికి వారి దగ్గర బడ్జెట్ కూడా లేదు. మా దగ్గర రూ.10 వేలు మాత్రమే ఉన్నాయి. బడ్జెట్ లేనప్పుడు ఇవ్వడం దేనికిలే.. అని వద్దన్నాను. నా స్నేహితురాలేమో చేస్తున్న పనికి ఎంతోకొంత తీసుకోవాలి కదా అని వారించింది. దాంతో వాళ్లకు ఫోన్ చేసి ఆ పది వేలు తీసుకుంటానన్నాను. నేను వద్దన్నానని వేరేవాటి కోసం కొంత వాడేశాం.. ఇప్పుడు మా దగ్గర రూ.6 వేలే ఉన్నాయని చెప్పారు. అలా నేను తొలి సినిమాకు రూ.6 వేలు తీసుకున్నాను. తర్వాత ఓ యాడ్ కోసం రూ.10 వేలు తీసుకున్నాను. ?కథ బాగుంటేనే సినిమాలు చేయాలని నియమం పెట్టుకున్నాను. అందుకే గమనం సినిమా తర్వాత మూడేళ్లు గ్యాప్ వచ్చింది. టిల్లు స్క్వేర్‌లో 15 సెకన్లు మాత్రమే కనిపించే రోల్ చేశాను. తెలుగు, తమిళంలో రెండు పెద్ద ప్రాజెక్టుల్లో, ఓ తమిళ సినిమాలో నన్ను చివరి నిమిషంలో తీసేశారు అని ప్రియాంక జవాల్కర్ చెప్పుకొచ్చింది. ప్రియాంక.. టాక్సీవాలా, తిమ్మరుసు, ఎస్ఆర్ కళ్యాణమండపం, గమనం సినిమాలు చేసింది.




## అజయ్ దేవగన్ 'రైడ్ 2' ట్రైలర్ రిలీజ్

యాక్షన్, మాస్, కామెడీ జానర్‌లతో పాటు ప్రయోగాత్మక సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటులలో బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ ఒకడు. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'రైడ్ 2'. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమాకు రాజ్ కుమార్ గుప్తా దర్శకత్వం వహిస్తుండగా.. 2018లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రైడ్ సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రం రాబోతుంది. రితేష్ దేశ్‌ముఖ్, వాణి కపూర్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. పనోరమా స్టూడియోస్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కుమార్ మంగత్ పాఠక్, అభిషేక్ పాఠక్, క్రిషన్ కుమార్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాను సమ్మర్ కానుకగా మే 01న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఈ మూవీ విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఆదాయపు పన్ను విభాగంలో(%×అఄశీఎవ ఝఇ ణవజ్ఘుతీఎవత్%) సీనియర్ అధికారిగా పనిచేసే అమయ్ పట్నాయక్ (అజయ్ దేవగణ్) రాజకీయ నాయకులతో పాటు వ్యాపారవేత్తల ఇళ్లపై దాడులు చేస్తూ వారిని నిద్రలేకుండా చేస్తుంటాడు. అయితే, ఒక రాజకీయ నాయకుడి ఇంటిపై ఐటీ దాడి చేయాలని అమయ్ పట్నాయక్‌కి ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందుతాయి. ఈ సందర్భంలో దాడి కోసం ఆ ఇంటికి వెళ్లిన తర్వాత ఏం సంభవించిందనేది ఈ చిత్ర కథాంశంగా తెలుస్తోంది.